

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 167 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 14, మే 2025 | పేజీలు 4 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# అధికారం అణిచివేత



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

**ఎమ్మెల్యేల పేర్లు చెబుతూ సామాన్యులపై కేసులు పెట్టిస్తున్నారు**

**ప్రశ్నిస్తే పగబట్టడం నాయకులను వెంబడించకపోతే వెంటాడి వేధించడం**

**కోటికి పైనున్న రైతులను ఆదుకునేదెన్నడు**

**సామాన్య ప్రజలకు జరుగుతున్న నష్టం కూడా అణిచివేతలో భాగమే**

**నాయకుల తీరు పట్ల పూర్తి అసహనం వ్యక్తపరుస్తున్న ప్రజలు**

**అణిచివేతకు ప్రధాన కారణాలు అక్రమ వ్యాపారాలు... అక్రమ ఆర్థిక సంపదలు**

**కోణాలు వెతికి మరీ అణచివేస్తున్నారు**

**చట్టాలు బలంగా ఉన్న సామాన్యులకు ఉపయోగంలేదు**

**పైసలున్నోనిదే రాజ్యం పలుకుబడి ఉన్నోడిదే సామ్రాజ్యం**

**న్యాయస్థానాలను ఎక్కువగా తప్పుతో పట్టిస్తున్నది అధికార బాధ్యులే**

**డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలుగు రాష్ట్రాల్లో సామాన్య ప్రజల అణిచివేత విపరీతంగా పెరిగిపోతుందని డాక్టర్ బరిగెల శివ తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్య వ్యక్తులపై స్థానిక ఎమ్మెల్యేల పేర్లు ఉచ్చరిస్తూ భయంకరమైన కేసులు పెట్టిస్తూ చిత్రవధకు గురి చేస్తున్నారన్నారు. ప్రతి జిల్లాలో సామాన్యుల కోసం కష్టపడి పనిచేస్తున్న ఒకరిద్దరు ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ఎమ్మెల్యేల సిఫారసు లెటర్లతో పోస్టింగులు ఇచ్చాక నాయకుల చెప్పుచేతల్లో విధులు నిర్వహిస్తున్న కొంతమంది అధికారులు సామాన్యులపై విచ్చలవిడిగా రెచ్చిపోతూ కసిధీర పగబడుతున్నారన్నారు. నకిలీ బంగారం మూటలను, పట్టుకునే చేతకాదు గాని సామాన్యులను వేధిస్తున్నారు. కరుడుగట్టిన భూకబ్జాదారులతో చేతులు కలుపుతూ స్టేషన్లను ఇష్టరాజ్యంగా భూకబ్జాలకు అడ్డాలుగా.... నిలయాలుగా మార్చేస్తున్నారు. నేరుగా కొంతమంది పోలీస్ అధికారులు ఐతే తరాలకు మించిన ఆస్తులను సంపాదిస్తున్నారన్నారు. విలాసవంతమైన విల్లాలు కరుడుగట్టిన ఆస్తుల సంపాదనపై మక్కువతో భూకబ్జాదారులకు పడని వ్యక్తులపై అధికార వ్యాపారం లాగా విరుచుకుపడుతున్నారన్నారు. చట్టాలు న్యాయస్థానాలు బలంగా ఉన్నప్పటికీ సామాన్యులకు నిరుపయోగంగా ఉందన్నారు. అక్రమంగా కేసులలో ఇరికించడం కోసం గొడవలు రేపి సామాన్యులను ప్రేరేపింపజేసి లక్ష్యం నెరవేర్చబడే విధంగా అసలు గోడవదారులను పక్కనపెట్టి కొసరిగాళ్లపై చిత్రహింసలు పెడుతున్నారన్నారు. హైడ్రా నిర్మాణం దాల్చింది కేవలం హైదరాబాదు కోసమేనా లేక రాష్ట్రమంతా అంటూ ప్రజలు పలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారన్నారు. భూకబ్జాదారులతో వ్యాపారాలు చేసే అధికారులు మానవత్వం సంపుకొని ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. అన్ని శాఖలలోని అధికారులు భూకబ్జాదారులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అక్రమ సంపాదనకు అలవాటు పడుతున్నారన్నారు. కేయూ అధికారులు అమ్ముడుపోయినంత మాత్రాన కబ్జాలు చేయబడిన భూములన్ని భూకబ్జాదారులకు వదిలేసినట్లేనా అన్నారు. కరుడుగట్టిన భూకబ్జాదారులు ఎమ్మెల్యేల చుట్టూ ప్రదక్షిణలు చేయుచు పోలీస్

- మిగతా 2లో..




# టెక్నాలజీతో పన్ను ఎగవేతలకు చెక్

**ఆదాయార్జన శాఖలపై మరోమారు సమీక్ష**

**అధికారులకు సిఎం చంద్రబాబు సూచన**

**అమరావతి,మే13(జై భీమ్ న్యూస్):**



టెక్నాలజీ సహాయంతో పన్ను ఎగవేతలకు చెక్ పెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.. ఆంధ్రప్రదేశ్‌లో ఆదాయార్జన శాఖలపై మంగళవారం ఆయన మరోసారి సమీక్ష నిర్వహించారు.. లోతైన అధ్యయనంతోనే రాష్ట్ర ఆదాయంలో పెరుగుదల కనిపిస్తుంది సీఎం చంద్రబాబు అన్నారు.. 30 ఏళ్ల ఫలితాల ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ ఏడాది రూ. 1 లక్షా 34 వేల కోట్లకు పైగా ఆదాయం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు సాంకేతికత వినియోగంతో పన్ను ఎగవేతలకు చెక్ పెట్టాలన్నారు.. అంతర్జాతీయంగా ఎర్రచందనం విక్రయాలకు కమిటీ- ఏర్పాటు- చేయాలని సూచించారు.. ఆదాయార్జన శాఖలపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. అధికారులకు పన్ను వసూళ్లు, ఎగవేతదారుల పట్ల తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశర చేశారు.. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు సీఎం చంద్రబాబు.. బంగారం అత్యధికంగా కొనుగోలు చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముందు ఉన్నప్పటికీ.. పన్ను ఆదాయంలో ఆ స్థాయిలో లేదు.. అధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టాలన్నారు.. ఇక, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో రవాణాశాఖ ఆదాయం పెరుగుతుంటే ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు పెరగలేదని ప్రశ్నించారు..? హైదరాబాద్ లేని లోటు- పూడ్చుకోవాలి... మనకు ఆదాయం వచ్చే హైదరాబాద్ లాంటి నగరం లేనందున.. దానిని పూడ్చుకునే విధంగా పనిచేయాలని స్పష్టం చేశారు సీఎం నారా చంద్రబాబు నాయుడు...

# చార్మినార్ వద్ద సుందరీమణుల సందడి

**గ్రూప్ ఫోటోలు దిగిన అందాల అతివలు**

**లాడ్ బజార్‌లో షాపింగ్ చేసిన ముద్దుగుమ్మలు**

**హైదరాబాద్,మే13(జై భీమ్ న్యూస్):**

ప్రపంచ సుందరీమణులు మంగళవారం సాయంతరి హైదరాబాద్ పాతబస్తీలో సందడి చేశారు. చార్మినార్ దగ్గర 109 దేశాల అందగత్తెలకు రెడ్ కార్పెట్ తో.. సంప్రదాయ అరబ్బీ మర్ఫా సంగీతంతో స్వాగతం పలికారు. చార్మినార్ అందాలను, చుట్టుపక్కల ప్రాంతాలను తమ సెల్ ఫోన్లలో బంధించుకున్నారు. ఆ తర్వాత చార్మినార్ దగ్గర ప్రత్యేక ఫోటో షూట్‌నిర్వహించారు. లాడ్ బజార్ లోని తొమ్మిది ప్రముఖ దుకాణాల్లో ఈ సుందరీమణులు షాపింగ్ చేసారు. గాజులు, ముత్యాల హారాలు, ఇంకా అలంకరణ వస్తువులు కొనుగోలు చేయడమే కాక.. అక్కడే గాజులు తయారీ విధానాన్ని కూడా స్వయంగా వీరు పరిశీలించారు. నాలుగు గ్రూపులుగా విడిపోయి ఒక్కో గ్రూప్ రెండు షాప్ లలో షాపింగ్ చేసేలా ఏర్పాట్లు- చేశారు. అనంతరం చార్మినార్ నుంచి చౌమహల్లా ప్యాలెస్ వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించారు. హెరిటేజ్ వాక్ కు అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ డైవర్షన్ విధించారు. పహెల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాతబస్తీ వీధులన్నీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మదీనా, చార్మినార్, శాలిబండ, హొల్గా జంక్షన్, ఖిల్వత్ రోడ్లను పూర్తిగా క్లోజ్ చేశారు. ఇవాళ రాత్రి 11 వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.




## ఎపి సైనిక్ స్కూల్లో తెలంగాన పిల్లలకు అవకాశం ఇవ్వాలి: పొన్నం

హైదరాబాద్,మే13(జై భీమ్ న్యూస్):

రాష్ట్రంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు- చేసే వరకు ఏపీలో తెలంగాణ పిల్లలకు స్థానికత్వం కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కేంద్రం, ఏపీ సర్కార్ నిర్ణయంతో సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష రాసిన 20వేల మంది విద్యార్థులు నైరాశ్యంలో ఉన్నట్లు- తెలిపారు. దేశంలో దాదాపు అన్ని రాష్ట్రాల్లో సైనిక్ స్కూళ్లు ఉన్నాయని, తెలంగాణలో తొందరగా ఏర్పాటు- చేయాలని కోరారు. ఈ విషయంలో కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## మ్యాక్ సొసైటీ అనుమతి రద్దు చేయాలి

రాత్రి పగలు తేడా లేకుండా డంపింగ్

మ్యాక్ సొసైటీకి ఇసుక క్వారీ కేటా యించడం చట్ట విరుద్ధం

హైకోర్టు ఆదేశాలను సైతం బేఖాతారు

సమ్మక్క సారక్క సొసైటీ గిరిజనుల ఆవేదన

2



## ప్రజలందరి సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పేదల ప్రభుత్వం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

వివరాలు 4లో

జై భీమ్ POWER OF PEOPLE

# నేడే గ్రేటర్ వరంగల్ నగరానికి వివిధ దేశాల సుందరీమణుల రాక





**సుందరీమణుల రాక సందర్భంగా ఏర్పాట్లు పూర్తి**
**హైదరాబాద్ నుండి హనుమకొండ హరిత కాకతీయ హెూటల్ కు రాక...**
**వేయి స్తంభాల దేవాలయం, ఫోర్ట్ వరంగల్ ను సందర్శించనున్న వివిధ దేశాల సుందరీమణులు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు గ్రేటర్ వరంగల్ నగరానికి బుధవారం వస్తున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ప్రపంచ సుందరి పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని చారిత్రక, వారసత్వ, పర్యాటక ప్రదేశాల సందర్శనకు వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు రానున్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని ప్రముఖ దేవాలయమైన వేయి స్తంభాల గుడి, ఫోర్ట్ వరంగల్ ను సందర్శించేందుకు రాజధాని నగరం హైదరాబాద్ నుండి బుధవారం వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు హనుమకొండకు చేరుకుంటారు. ప్రపంచ సుందరి పోటీలు జరుగుతున్న హైదరాబాద్ నుండి వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు నేరుగా హనుమకొండలోని హరిత కాకతీయ హెూటల్ కు బుధవారం సాయంత్రం 4: 35 గంటలకు చేరుకుంటారు. హరిత కాకతీయ వద్ద వివిధ దేశాలకు చెందిన సుందరీమణులకు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా బతుకమ్మ, సంగీత వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలుకుతారు. బుధవారం సాయంత్రం 5:25 గంటలకు హెూటల్ హరిత కాకతీయ నుండి బయలుదేరి వేయి స్తంభాల గుడికి చేరుకుంటారు. అక్కడ ఆలయ సందర్శన అనంతరం సాయంత్రం 6:25 గంటలకు ఫోర్ట్ వరంగల్ కు బయలుదేరుతారు. ఫోర్టు వరంగల్ కార్యక్రమాల అనంతరం 7:35 బయలుదేరి హరిత కాకతీయ హెూటల్ కు చేరుకుంటారు. హరిత కాకతీయ లో డిన్నర్ అనంతరం హైదరాబాద్ కు బయలుదేరి వెళ్తారు. చారిత్రక నగరమైన వరంగల్ లోని ప్రముఖ దేవాలయమైన వేయి స్తంభాల గుడి, ఫోర్ట్ వరంగల్ ను ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు సందర్శిస్తున్న నేపథ్యంలో వరంగల్ ఖ్యాతి విశ్వవ్యాప్తం కానుంది. వరంగల్ నగరానికి సుందరీమణుల రాక నేపథ్యంలో వివిధ శాఖల అధికారులు, ఈవెంట్ మేనేజ్ మెంట్ సంస్థ ప్రతినిధులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.

# మ్యాక్ సొసైటీ అనుమతి రద్దు చేయాలి

**రాత్రి పగలు తేడా లేకుండా డంపింగ్**
**మ్యాక్ సొసైటీకి ఇసుక క్వారీ కేటా యించడం చట్ట విరుద్ధం**
**హైకోర్టు ఆదేశాలను సైతం బేఖాతారు**
**సమ్మక్క సారక్క సొసైటీ గిరిజనుల ఆవేదన**

**తెలంగాణ, జైభీమ్,మంగపేట, మే 13**

శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు మ్యాక్ సొ సైటీకి ఇసుక క్వారీ కేటాయించడం చట్ట విరుద్ధంమని పగి డి ద్ద రాజు సమ్మక్క సారక్క ఎస్టి ఇసుక క్వారీ లేబర్ కాంట్రా క్టు సోసైటీ సంఘం సభ్యులు అన్నారు. మంగపేట మండలం వాడగూడెంలో చట్ట విరుద్ధంగా జరుగుతున్న శ్రీ నల్లపోచమ్మ తల్లి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు మ్యా క్ సొసైటీకి ఇసుక క్వారీ దగ్గరకు మంగళవారం సమ్మక్క సారక్క ఎస్టి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు సోసైటీ సంఘం సభ్యులు నిరసన తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతు గత మూడు సంవత్సరాల నుండి క్వారీ పర్మిషన్ జాయింట్ సర్వే జరిపించి అన్ని అను మతులు పగిడిద్ద రాజు సమ్మక్క సారక్క ఎస్టి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు సంఘం ద్వారా పొంది ఉన్న కానీ దానికి విరుద్ధంగా వాడగూడెం 4,వాడ గూడెం 5 ఇసుక క్వా రీలకు గ్రామసభని ర్వహించి శ్రీ నల్లపోచమ్మ తల్లి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు మ్యాక్ సొసైటీకి ఆమోదం తెలిపారని సమ్మక్క సారక్క సొసైటీ జాయింట్ సర్వే చేసినప్పుడు శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఇసుక క్వారీలేబర్ కాంట్రాక్టు మ్యాక్ సొసైటీ అనేది లేదు శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఇసుక క్వారీలే బర్ కాంట్రాక్టు మ్యాక్ సొసైటీ 23 మంది సభ్యులతో యాక్ట్ 1995 చట్టం ప్రకారం జూన్ 7 2023లో స్థాపించడం జరిగిందని వారు అన్నారు.కాని పగిడిద్ద రాజు సమ్మ క్క సారక్క ఎస్టి ఇసు క క్వారీ లేబర్ కాంట్రాక్టు సంఘం లిమిటెడ్ 2010 న స్థాపించి 110 సభ్యులతో అప్పటి నుండి ఇప్పటి వరకు అనగా 2025 వరకు ఆడిటింగ్ చేసుకొంటు వస్తున్నామని వారు తెలియజేశారు.గ్రామ సభలో అధికారుల వైఫల్యం లేక రాజకీయ నాయకుల అండదండలతో మా సొసైటీకి గుర్తింపు లేదని తప్పుడు ప్రచారం చేసి మమ్ములను మా సొసైటీని గ్రామ సభలో పాల్గొన కుండా చేశారని కావున మాకు అన్యాయం జరిగిందని హైకోర్టును ఆశ్రయించగా కోర్టు మ్యాక్స్ సొసైటీని రద్దు పరచి ఇసుక క్వారీ తవ్వకాలను ఆపివేయాలని రిట్ పిటిషన్ ద్వారా అన్ని శాఖలకు కోర్టు ద్వారా నోటీసులు వచ్చిన వారి తవ్వకాలు మాత్రం ఆపడం లేదని గిరిజనులకు ఉపాధి కోసం సొసైటీల ద్వారా ఇసుక క్వారీలకు ప్రభుత్వం అనుమతులు ఇస్తారు కానీ ఇక్కడ మాత్రం భారీ యంత్రాలతో రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక త్రవ్వకాలు జరుపుతు న్నారని వారు వాపో యారు.దీనివల్ల మాకు మా గిరిజనులకు ఉపాధి కోల్పోయి కుటుంబాలు గడవడం కష్టంగా మారింది కావున ములుగు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి మాకు న్యాయం చేయాలని సమ్మక్క సారక్క సొసైటీ తరపున విజ్ఞప్తి చేస్తున్నాం హైకోర్టు ద్వారా వచ్చిన ఆర్డర్ కాపీని సంబంధిత అధికారులకు అందించిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు కావున జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే గతంలో ఇచ్చిన మ్యాక్ సొసైటీ అనుమతులను రద్దుపరిచి తిరిగి మరల గ్రామసభ నిర్వహించి మా గిరిజనులకు సమ్మ క్క సారక్క సొసైటీకి న్యాయం చేయగలరని కోరుచున్నామని లేనియెడల గిరిజనుల అందరం కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నమని వారు తెలిపారు.ఈ కార్య క్రమంలో సమ్మక్క సారక్క ఇసుక క్వారీ సొసైటీ అధ్యక్షులు అధ్యక్షులు వాసం మల్లయ్య,ఉపాధ్య క్షులు పోలబోయిన రవరాజు,మాజీ ఉపాధ్యక్షులు వాసం బుచ్చయ్య,మడి సతీష్,రాధాకృష్ణ, వాసం జమున,కల్తీ లక్ష్మి,వాసం లక్ష్మి, వాసం రజిత,మల్లి కార్జున్,నరసయ్య లక్ష్మి,పాల్గొన్నారు.

# కమనీయంగా హనుమాన్ శోభాయాత్ర



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

మండల కేంద్రంలో ఆంజనేయ స్వాముల ఆధ్వర్యంలో హనుమాన్ శోభయాత్ర వైభవంగా నిర్వహించారు. హనుమాన్ నామస్మరణతో ఐనవోలు గ్రామ పుర వీధులు మార్మోగాయి.హనుమాన్ శోభాయాత్ర అత్యంత వైభవంగా సాగింది.హనుమాన్ విగ్రహాన్ని ఊరేగిస్తూ ర్యాలీ నిర్వహించారు.ఆంజనేయ స్వాములకు బి ఆర్ ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం రఘువంశీ గౌడ్ అరటి పండ్లు పంపిణీ చేశారు.అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై హనుమాన్‌విగ్రహాన్ని ఏర్పాటు ర్యాలీలో యువత హనుమాన్ జెండాలతో సందడి చేశారు.ఈ కార్యక్రమంలో కాటబోయిన చందు, కాటబోయిన అశోక్ చేరాలు దేవేందర్ మదూరి శేఖర్, వెంకన్న, రఘు,రాజు పాల్గొన్నారు.

# దళిత బంధు లబ్ధిదారులకు వెంటనే రెండవ విడత నిధులు విడుదల చేయండి

**కరీంనగర్ జిల్లా కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**కరీంనగర్ జిల్లా (హుజురాబాద్) జై భీమ్ న్యూస్**

హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన దళిత బంధు పథకంలో ఇంకా మంజూరు కాకుండా మిగిలిపోయిన సుమారు 5వేల మంది లబ్ధిదారులకు తక్షణమే రెండవ విడత నిధులు విడుదల చేయాలని కోరుతూ హుజురాబాద్ శాసనసభ్యులు శ్రీ పాడి కౌశిక్ రెడ్డి గారు కరీంనగర్ జిల్లా కలెక్టర్ ని సోమవారం కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన దళిత బంధు పథకాన్ని ప్రారంభించిన తెలంగాణ తొలి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. హుజురాబాద్ నియోజకవర్గానికి ఈ పథకం కింద 18,000 లబ్ధిదారులకు రూ.10 లక్షల చొప్పున మంజూరు చేసిన నిధులు ఒక దిశగా మార్గదర్శకంగా నిలిచాయి. ఇప్పటివరకు 13,000 మందికి నిధులు విడుదలై, వారు తమ యూనిట్లను విజయవంతంగా అమలు చేసుకున్నారు. అయితే మిగిలిన సుమారు 5 వేల మంది లబ్ధిదారులు ఇప్పటికీ ఎదురుచూస్తున్నారు. వారి ఖాతాల్లో పైసలు జమ అయినప్పటికీ వాటిని ఫ్రీజ్ చేసి ఉంచడమే వారి కుటుంబాల ఆర్థిక స్థితిని దెబ్బతీసింది. ఈ నిధుల విడుదలకు ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసినా, ఇప్పటికీ ఒక్క లబ్ధిదారుడికీ నిధులు విడుదల కాలేదు. ప్రభుత్వంపై అదనపు భారం లేకుండా ఇప్పటికే జమ అయిన ఈ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రధాన డిమాండ్లలో లబ్ధిదారుల ఖాతాల్లో ఉన్న ఫ్రీజ్‌ను తక్షణమే ఎత్తివేయాలి. మిగిలిన 5,000 లబ్ధిదారులకు రెండవ విడత నిధులు వెంటనే విడుదల చేయాలి. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, ఇల్లందకుంట మాజీ ఎంపీపీ పావని వెంకటేశ్, మొలుగు దిలీప్, నాగి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారం.. అణిచివేత

మొదటి పేజీ తరువాయి

ఉన్నతాధికారులకు ఎమ్మెల్యేల పేర్లను ఉచ్చరిస్తూ కబ్జా భూములను కాపాడుకుంటుండడమే కాకుండా కబ్జా భూములకు అడ్డుపడుతున్న వాళ్లను అదే పోలీసు అధికారులచే చిత్రవధకు గురి చేస్తున్నారన్నారు. కేయూ భూములను కాపాడుతామని ప్రమాణాలు చేసిన ముఖ్యమంత్రులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కబ్జాదారులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు భూకబ్జాదారులను సార్ అని సంబోధిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోటికి పైనున్న రైతులను ఆదుకోవడంలో విఫలమవుతున్న ప్రభుత్వం అంటూ రైతులు లబోదిబోమని మొత్తుకుంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలవడానికి బలమైన మూనస్తంబాలుగా 30 లక్షల మంది నిరుద్యోగ యువత 60 లక్షల మంది రైతులు 18 శాతం ఉన్న వికలాంగులు, క్రైస్తవులు, ముస్లింలు 100కు 90 శాతం సహకరించారన్నారు. ప్రభుత్వాలకు తెలిసి జరుగుతుందా తెలియక జరుగుతుందా పసిగట్టలేని స్థితిలో ప్రజలు జీవిస్తున్నారు. శాంతి భద్రతల విషయంలో కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని ప్రభుత్వాలు తెలియజేస్తున్నప్పటికిని భూ కబ్జాదారుల విచ్చలవిడితనం మాత్రం ఏ రాష్ట్రాలలో చూసిన 100కు 100 శాతం పెరిగిపోయిందన్నారు. శాసనసభ్యులే స్వయంగా భూకబ్జాదారులను వాహనాలలో తిప్పుకుంటుంటే సామాన్యుల పరిస్థితి ఏంది అన్నారు. ఆర్థికంగా అక్రమమైన సంపాదనను సంపాదించాలంటే శవాలపై పేలాలను కూడా వదిలిపెట్టడం లేదన్నారు. అక్రమంగా విస్తారమైన సంపదను సంపాదించుకొనుటకు ఆరటపడుతున్న భూకబ్జాదారులకు అధికారులంతా సలాం కొడుతున్నారన్నారు. కార్మికులకు కూలి దొరకదు ప్రభుత్వాలు ఆదుకోలేవని కార్మిక సంఘం కన్నీరు పెడుతుందన్నారు. ఒకవైపు కేంద్రం కార్మిక చట్టాలను కఠిన తరమ్ చేస్తుంటే పేద ప్రజలకు బువ్వ కూడా దొరకడం కష్టమేరన్నారు. ఎటు తిరిగి అణిచివేతంత సామాన్య ప్రజల మీద తప్ప భూకబ్జాదారులపై అక్రమ వ్యాపారస్తులపై నకిలీ గోల్డ్ అమ్మకాలదారులపై ప్రజలను మోసం చేస్తూ కోట్ల రూపాయల చిట్ ఫండ్స్ దందాలు నడుపుతున్న వాళ్ళపై ఎలాంటి చర్యలు చేపట్టడం లేవన్నారు. ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలకు సంబరాల మీదున్న శ్రద్ధ ప్రజాసేవపై లేదన్నారు. ఆషామాసి సేవలందియడానికి ప్రజలు ప్రభుత్వాలను గెలిపించుకోలేదన్నారు. నిర్దిష్టమైన ప్రణాళికలను అమలుపరుస్తూ అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి పరచడం కోసమే తెలుగు రాష్ట్రాల్లో పాత ప్రభుత్వాలను కూల్చివేసి కొత్త ప్రభుత్వాలను ఎన్నుకున్నారన్నారు. పక్కనున్న నాయకున్ని పొగడ కుంటే కసిధీర పగబడుతున్నారన్నారు. భూ సెటిల్మెంట్లు మనీ సెటిల్మెంట్లు అక్రమ వ్యాపారాల సెటిల్మెంట్ల కోసమే అన్ని శాఖల అధికారులను సామాజిక వర్గ కోణంలో పోస్టింగులు తెప్పించుకుంటున్నారన్నారు. అణిచివేత అన్యాయం అని తెలిసినప్పటికిని అమలుపరచి కొనసాగించడంలో మాత్రం పక్కా కుట్రలు పన్నుతున్నారన్నారు. సామాన్యులను వేధించడంలో అన్ని శాఖల అధికారులు సామాన్యులను అంతర్జాతీయ తీవ్రవాదుల కన్నా ఎక్కువగా చిత్రీకరిస్తున్నారన్నారు. సామాన్య ప్రజలను పూర్తిగా అణిచివేస్తామంటే ప్రభుత్వాలు పతనాన్ని కోరి తెచ్చుకోవడమేనన్నారు. నాయకులు నటిస్తున్నారని అధికారులు పాటిస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు. రాష్ట్రంలో చాలా చోట్ల టైం పాస్ కోసం రాజకీయాలు చేస్తూ పైసా సంపాదన కోసం వ్యాపారాలు చేస్తున్నారన్నారు. అణిచివేత ఎంతటి తీవ్రమైనదంటే చివరకు రైతులు ప్రశ్నిస్తే జైల్లో వేసే కఠిన తరాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. సామాన్యులు ప్రశ్నిస్తే కుటుంబాలపై దాడులు చేస్తున్నారన్నారు. భూ కబ్జాదారులు మాత్రం రాజకీయ నాయకులతో యదేచ్ఛగా తిరుగుతున్నారన్నారు. ఏ పార్టీ అనేది ముఖ్యం కాదు గాని పార్టీ మారితే చాలు పాపాలన్నీ మటుమాయమైనట్లేనంటూ ప్రస్తుతం కొనసాగుతున్న రాజకీయాల పట్ల ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారన్నారు. సామాన్య ప్రజలను అణిచివేయడానికి ముఖ్యమంత్రి కార్యాలయం కాడికెళ్లి సైతం పైరవీలు చేస్తున్నారన్నారు. తలా తోక లేని పోరాటాలు కొనసాగిస్తున్నామని ప్రచారాలు చేసుకునే ప్రతిపక్షాల నాయకులు సామాన్య ప్రజలకు అండగా నిలవడంలో పూర్తిగా విఫలమవుతున్నారన్నారు. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించడమే కాకుండా సామాన్య ప్రజలకు అండగా నిలవడంలో ప్రతిపక్షాలు పూర్తిగా విఫలమవుతున్నాయన్నారు. ఒకరిపై మరొకరు మాటలాడుకోవడం మినహాయిస్తే ,తిట్టుకోవడం మినహాయిస్తే ప్రజాసేవకు పెద్దగా ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ సంక్షేమం అని ప్రతి సమావేశాల్లో నీతులు వల్లిస్తున్న నాయకులంతా తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న పరిపాలన అభివృద్ధి పట్ల మూడు నెలలకు ఒకసారి శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. ఆర్థిక సంపద అడ్డదారిలో ఆగమవడానికి అభివృద్ధి పేరున జరుగుతున్న దోపిడియే కారణమాని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్ర మంత్రులకు రాష్ట్ర నాయకులకు ముఖ్యమంత్రిలకు భూకబ్జాదారులపై కఠినమైన చర్యలు తీసుకునే అధికారం లేదా అంటూ అడిగారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని భయంకరమైన కబ్జాలు కొనసాగిస్తున్న ప్రతి వ్యక్తి సోషల్ మీడియాలో ప్రధాన నాయకులతో కలిసిన ఫోటోలను జతపరుస్తూ విపరీతంగా ఉపయోగించుకుంటున్నారన్నారు. కబ్జాదారులను కట్టడి చేయకపోతే ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనట్లేనని స్పష్టం చేశారు. భూకబ్జాదారులను నెత్తిన మోస్తున్న పోలీస్ అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారి డిజికి విజ్ఞప్తి చేశారు. ఆగమవుతున్న సమాజాన్ని అంతుపట్టరాన్ని విశ్వాసంతో కాపాడండంటూ ఇరు రాష్ట్రాల హెూం మంత్రులకు తెలియజేశారు.

## సంపాదకీయం

# మంచీ-చెడూ నేర్పితేనే మంచి పౌరులయ్యేది!

భావిభారత భవితవ్యాన్ని ఘనంగా ఆవిష్కరించంలో నేటి బాలలకు, విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మేధావులు, విద్యావంతులు తగిన మార్గ నిర్దేశం చేయాలి. ఎక్కడో జరిగిన అవాంఛనీయ సంఘటనలకు భయపడి, తమ పిల్లలు కూడా అదే బాటపడతారనే భయంతో, పిల్లల విషయంలో చూసీ చూడనట్లు వ్యవహరించడం వలన భవిష్యత్తులో జరిగే అనర్థాలు అత్యంత ప్రమాదకరంగా ఉంటాయి. అతి గారాబంతో పిల్లలను పెంచడం మంచిది కాదు. విద్యార్థుల విషయంలో తల్లిదండ్రులు అత్యంత జాగరూకతతో వ్యవహరించాలి. ఈ మధ్యకాలంలో చాలామంది విద్యార్థులను చూస్తున్నాం. ఫోన్ కొనివ్వలేదని, ల్యాప టాప్ చూడనివ్వలేదని, బాగా చదువుకోమంటున్నారని, మార్కులు సరిగా రాలేదని, తల్లిదండ్రులు మందలించారని, ప్రిన్స్‌పల్ తిట్టాడని, ఉపాధ్యాయుడు కొట్టాడని ఇలా వేర్వేరు కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారి గురించి వింటూనే ఉన్నాం. అడిగినవన్నీ కొనిచ్చి, అతి గారాబం చేయడం వలన, పొగడ్తలకు అలవాటుపడి, ఎప్పుడో ఒకసారి తల్లిదండ్రులు తిట్టినందుకు తీవ్రంగా మనస్తాపం చెంది, ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్న నేటితరం బాలల, విద్యార్థుల మానసిక స్థితిని గురించి తల్లిదండ్రులు కూలంకషంగా అధ్యయనం చేయాలి. మంచి పని చేస్తే చిన్న ప్రశంస, చెడ్డ పని చేస్తే మందలించడం అవసరం. దాదాపు 5 సంవత్సరాల వయసు వచ్చే వరకు పిల్లలపై భారం మోపకూడదు. ఆటపాటలతో, మన వ్యవహారశైలితో వారికి ప్రేమాప్యాయతలను చవిచూపించాలి. చిన్నచిన్న కథలద్వారా, పాటలద్వారా వారికి లోకం గురించిన ప్రాథమిక అవగాహన కలిగించాలి. టివిలకు, మొబైల్ ఫోన్లకు పిల్లలను దూరంగా ఉంచాలి. పుస్తకాలలోని బొమ్మల ద్వారా జ్ఞానం వైపు దృష్టిని మళ్ళించాలి. స్పష్టమైన ఉచ్చారణ అలవాటు చేయాలి. నాట్యం, సంగీతం వైపు ఆసక్తి కలిగేలా చేయాలి. కేవలం రెండు మూడు సంవత్సరాల వయసులోనే స్కేటింగ్, స్విమ్మింగ్ వంటి వాటి జోలికిపోవద్దు. 5 సంవత్సరాలు దాటిన తర్వాత పిల్లలకు వారి తప్పొప్పులను తెలియ చేసి, సన్మార్గంలో పెట్టడం అవసరం. అలాకాకుండా ఏం చేసినా పొగడుతూ, పెంచడం వలన పిల్లలు మనకు తెలియకుండానే ఒక కంఫర్ట్ అండ్ సెన్సిటివ్ జోన్‌లోకి వెళ్ళి పోతున్నారు. ఎండలోకి వెళ్ళనీయకుండా, వానకు తడవనీయకుండా, దుమ్ము ధూళి సోకనీయకుండా, ముట్టుకుంటే హాండ్ వ్యాష్ చేసుకునే విధంగా పెంచడం వలన పిల్లల్లో రోగనిరోధక శక్తితగ్గిపోతుంది. చేతులు కడుక్కోవాలి. కాని ఖరీదైన హ్యాండ్ వాష్‌తో కాదు. బలమైన ఆహారం పెట్టండి. చికెన్లు, మటన్లు, బిర్యానీలు తింటే బలమొస్తుందనే భ్రమను వీడండి. రోజూ ఒకే రకమైన తిండి పెట్టకండి. మెనూ మార్చండి. పిల్లలకు అన్ని రకాల పోషకాలు అందేటట్లు చూడండి. చిన్నప్పటి నుండే రుచిపచీ లేని ఆహారం పెట్టి పిల్లలను చప్పిడి కూటితో రుచికి దూరం చేయకండి. కెమికల్ ఫుడ్‌కు పిల్లలను దూరం ఉంచాలి. తల్లిదండ్రులకు, బంధువులకు, పెద్దలకు పిల్లలను దగ్గర చేయాలి. అప్పుడప్పుడూ గ్రామీణ వాతావరణాన్ని పిల్లలకు పరిచయం చేయడం. ప్రకృతి అందాలను పిల్లలను ఆస్వాదించనీయండి. పిల్లలకు చిన్నప్పటినుండే మంచి మంచి ప్రదేశాలను చూపించండి. మంచి వాతావరణంలో పెరిగేటట్లు చేయండి. తల్లిదండ్రులు పద్ధతిగా ఉంటే పిల్లలు కూడా పద్ధతిగా పెరుగుతారు. కుటుంబ వాతావరణం సరిగా లేకపోతే పిల్లల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుంది. ఆటపాటలతో, చదువు సంధ్యలతో, అందరితో కలివిడిగా ఉండేటట్టు పిల్లలను పెంచండి. మంచి చదువు, సంస్కారం, ఇతరులకు పెట్టే గుణం, మంచిని పంచే గుణం పిల్లలకు నేర్పండి. కుళ్ళు, కుతంత్రాలు, స్వార్థపూరిత మైన మనస్తత్వాలను విడనాడి, పిల్లలను సద్గుణాలతో పెంచండి. ఏ విత్తనం నాటితే అదే మొక్క మొలుస్తుంది. పిల్లల పెంపకం అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలోసాగాలి. పెద్దలను గౌరవించకపోవడం, తల్లిదండ్రులను పట్టించుకోకపోవడం, మేలుచేసిన వారికి కీడును తలపెట్టడం, కృతజ్ఞత మరచి ప్రవర్తించడం, స్వార్థం పతాక స్థాయికి చేరడం నేటి సమాజంలో చూస్తున్నాం. పెట్టి తినే సంస్కృతి పోయి, దోచుకుని తినే సంస్కృతి ప్రబలింది. ఇలాంటి లక్షణాలు గల వాతావరణంలో పిల్లలు పెరిగితే వారు భవిష్యత్తులో ఎలా తయారవుతారో వేరే చెప్పనక్కరలేదు. ఆకాశంలో విహరిస్తూ, నేలను తూలనాడడంలో ఔచిత్యం లేదు. నింగినంటే భవనాలకు కూడా నేలే ఆధారమన్న సత్యం విడవరాదు. మట్టిలో కలిసే శరీరాలకు మేలిమి రంగులు పూసి, మట్టి వాసనను అసహ్యించుకోవడం అత్యంత అసహ్యకరం. నేలవిడిచి సాము చేయడం మూర?త్వం. వృక్షం శాఖోపశాఖలుగా విస్తరించి, మహా వృక్షమైనా దాని వేళ్ళు మట్టిలోనే ఉంటాయన్న నిజం మరిస్తే ప్రమాదం. ఎవరు, ఎంత ఎత్తుకు ఎదిగినా, వారి చూపు భూమిపై కేంద్రీకరించక తప్పదు. ఆకాశం వైపు చూస్తూ నడిస్తే, నేలపై బోర్లాపడక తప్పదు. అప్పుడు కూడా నేలే ఆధారం. దారం లేని గాలి పటం నేలపై పడకతప్పదు. దీనిని బట్టి మనకు విషయం అర్థం కావాలి. వెలుగు నిచ్చిన దీపాన్ని ఆర్పేసి, ఎక్కించిన నిచ్చెనను కూలదోసి, అవహేళన చేయడం మూర?త్వం. గాలికి వంగిన చిన్న మొక్కను అలాగే వదిలేస్తే ఆ మొక్క పెరిగి వంకర టింకర చెట్టుగా తయారవుతుంది. వంగిన మొక్కను నిటారుగా నిలబెట్టడానికి చిన్నకర్రతో మొక్కను కట్టినట్టు, సద్గుణాలతో, మంచి మాటలతో పిల్లలకు చిన్నతనం నుండి విలువలను నేర్పితే పెద్దయ్యాక రుజుమార్గంలో పయనించే అవకాశమేర్పడుతుంది. పిల్లలకు నీతికథలను వినిపించండి. మన పెంపకాలు ఎంత పటిష్టంగా ఉన్నా పెరిగి పెద్దయ్యాక మారిపోయేవారు కూడా ఉంటారు. మన ప్రభావం కంటే దుష్టుల ప్రభావం వారిపై అధికంగా ఉండడం, లొంగిపోయే బలహీనమైన మనస్తత్వం కలిగి ఉండడం దీనికి కారణం. వ్యక్తిత్వం బలంగా ఉండాలి. బంధాలను భారంగా భావించకూడదు. మారిపోయే మనస్తత్వాల వలన వ్యక్తిత్వం దెబ్బతింటుంది. చిన్నప్పటి నుండి మంచిగా పెరిగినా, పెరిగి పెద్దయ్యాక దుర్జనుల సాంగత్యంలో దుర్భోధలకు బానిసలై సద్గుణాలు కోల్పోవడం ఆరోగ్యానిచ్చే ఔషధాన్ని వదిలేసి, మత్తును కలిగించే మాదకద్రవ్యాల వెంటపడడం లాంటిది. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు రాకుండా బాల్యంలోనే సద్గుణాలకు, వివేకానికి బలమైన పునాదులు పడాలి. నేల మీద నిలబడడమే కాదు, మాట మీద నిలబడడం కూడా నేర్పాలి.

# బుర్కినా ఫాసోలో జిహాదీ మూకల దాడులు..

బమాకో: ఉత్తర బుర్కినా ఫాసోలో జిహాదీ మూకలు మారణహోమం సృష్టించారు. పలు ప్రాంతాల్లో విచక్షణారహితంగా జరిపిన దాడిలో 100 మందికి పైగా మరణించారు. చనిపోయినవారిలో ఎక్కువ మంది సైనికులు, సహాయ కార్మికులు ఉన్నారని స్థానిక నివాసితులు తెలిపారు. సైనిక స్థావరం, డిజిబో పట్టణంతో సహా అనేక ప్రదేశాలపై దాడులు చేశారు. సహెల్ ప్రాంతంలో ఉన్న జమాత్ నస్ర్ అల్-ఇస్లాం వాల్-ముస్లిమిన్ లేదా %జీఎన్×వీ% అని పిలువబడే అల్-ఖైదాతో జతకట్టిన జిహాదీ మూకలు దాడులకు పాల్పడ్డారు. అనంతరం ఈ దాడులకు బాధ్యత తమదేనని ప్రకటించాయి. 23 మిలియన్ల మంది జనాభా కలిగిన బుర్కినా ఫాసో దేశ పాలనా సైనిక జుంటా ఆధ్వర్యంలో కొనసాగుతోంది. ఆఫ్రికాలోని సహెల్ ప్రాంతంలో భద్రతా సంక్షోభం కారణంగా జిహాదీ, అల్ ఖైదా తీవ్రవాదులతో తీవ్రంగా దెబ్బతిన్న దేశాలలో ఇది ఒకటి. హింసాత్మక తీవ్రవాదానికి ప్రపంచ హాట్ స్పాట్‌గా మారింది. 2022లో రెండు తిరుగుబాట్లకు దారితీసిన హింస ఫలితంగా బుర్కినా ఫాసోలో దాదాపు సగం ప్రాంతం కోల్పోయింది.

# రిజర్వేషన్లపై కులగణన ప్రభావం

భారత దేశంలో బ్రిటిష్ పాలనా కాలం నుండే జనాభాను లెక్కించడం మొదలైంది. 1881లో మొదలైన జనగణన ప్రతి పదేళ్ళకోసారి లెక్కించడం జరుగుతున్నది. 1931 జనగణన వరకు కులాల వివరాల్ని కూడా సేకరించేవారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1951లో జరిగిన జనగణన నుండి షెడ్యూల్డు కులాలు, తెగల వారిని మినహాయించి మిగిలిన కులాల వివరాల్ని నమోదు చేయడం లేదు. 2021 లో జరగాల్సిన జనగణన కరోనా మహమ్మారి వల్ల జరగలేదు. వివిధ రాష్ట్రాలో అసెంబ్లీ ఎన్నికలు, తదనంతరం లోక్‌సభ ఎన్నికలు జరగడంతో జనాభా లెక్కలు వాయిదా పడుతూ వచ్చాయి. దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన కూడా చేయాలని కాంగ్రెస్ పార్టీతో సహా అన్ని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం అనూహ్యంగా జనాభా లెక్కలతోపాటు కులగణన కూడా చేయనున్నట్లు ప్రకటించింది. జనాభా లెక్కలు అనే అంశం భారత రాజ్యాంగంలోని కేంద్ర జాబితాలో పేర్కొనబడిన అంశం కాబట్టి కేంద్రమే సమగ్రంగా జనగణన చేస్తామని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. భారత దేశమంటే భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక. వివిధ మతాలు, కులాలు, ప్రాంతాలు, భాషలు, సంస్కృతులు, ఆచార వ్యవహారాలు ఎన్ని ఉన్నా మనమంతా భారతీయులమనే భావన ఇక్కడి ప్రజల్లో బలంగా ఉంటుంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగే ఎనిమిదో జనగణన ఇది. దీంట్లో కులాలవారీగా వివరాల్ని సేకరించడం ద్వారా దేశంలో ఉన్న 28 రాష్ట్రాలు, 8 కేంద్ర ప్రాంత పాలిత ప్రాంతాల్లో ఆయా సామాజిక వర్గాల్లోని కులాల జనాభాతోపాటు వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు, విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో వారి వాటా కూడా తెలిసే అవకాశం ఉంటుంది. దేశంలో జనాభాను ఒసి, బిసి, ఎస్సి, ఎస్టి సామాజిక వర్గాలుగా వర్గీకరించారు. అయితే ఒక్కో కులం, ఒక్కో రాష్ట్రంలో, ఒక్కో వర్గంలో ఉంటుంది. వివిధ రాష్ట్రాల్లో ఆయా కులాల సామాజిక, ఆర్థిక వెనకబాటు ఆధారంగా ఈ విధంగా వర్గీకరించబడ్డాయని చెప్పవచ్చు. ఒక రాష్ట్రంలో ఒక సామాజిక వర్గం ఒసి జాబితాలో ఉంటే మరో రాష్ట్రంలో బిసి జాబితాలో చేర్చబడింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో 1976 వరకు బిసి జాబితాలో ఉన్న కొన్ని కులాల్ని ఎస్టి జాబితాలోకి చేర్చడం జరిగింది. ఇప్పటికీ చాలా కులాలు తమను బిసి, ఎస్సి, ఎస్టిల జాబితాలో చేర్చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్ని డిమాండ్ చేస్తున్నాయి. జనాభా లెక్కలతోపాటు కులాల వారీగా వివరాల్ని సమగ్రంగా సేకరించడం వల్ల దేశవ్యాప్తంగా ఏయే కులాలు సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనకబాటుకు గురయ్యాయో తెలుసుకునే అవకాశం ఉంటుంది. దీని ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించే సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగే వీలుంటుంది. గత లోక్‌సభ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా కులగణన జరపాలని పెద్ద ఎత్తున కాంగ్రెస్ ప్రచారం చేసింది. తాము అధికారంలోకి వస్తే రిజర్వేషన్ పరిమితిని తొలగిస్తామని కూడా చెప్తోంది. దేశవ్యాప్తంగా పౌరులందరికీ విద్య, ఉద్యోగావకాశాలతోపాటు, సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వాన్ని కల్పించడం రిజర్వేషన్ ముఖ్య ఉద్దేశంగా చెప్పవచ్చు. 2011 జనగణన ప్రకారం దేశంలో ఎస్సి సామాజిక వర్గజనాభా 16.6% అయితే వారికి 15% రిజర్వేషన్, ఎస్టి జనాభా 8.6% అయితే వారికి 7.5% రిజర్వేషన్ అమలవుతుంది. ఒబిసి జాబితాలో ఉన్న వారికి 27% రిజర్వేషన్ అమలు అవుతుంది. అయితే ఒబిసి జనాభా ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉంది. పేదరికానికి కులం, వర్గంతో సంబంధం లేదని 2019 లో కేంద్ర ప్రభుత్వం ఒసిల్లోని పేదల కోసం ఎస్సి, ఎస్టి, బిసి వర్గాల రిజర్వేషన్ ప్రయోజనాలకు నష్టం వాటిల్లకుండా 103 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఇడబ్ల్యుఎస్ చట్టం తీసుకువచ్చి 15(6), 16(6) ఆర్టికల్స్ ప్రకారం 10% రిజర్వేషన్‌ను కల్పించింది. దీంతో దేశంలోని ఒసి, బిసి, ఎస్సి, ఎస్టి వర్గాల్లో అర్హులైన ప్రతి వ్యక్తికి రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్ ఫలాలు దక్కేందుకు అవకాశం ఏర్పడింది. రిజర్వేషన్ అనే అంశం సమాజంలోని సామాజిక న్యాయం, సమానత్వం, చట్టపరమైన పరిమితుల మీద ఆధార పడి ఉంటుంది. ఈ అంశం పై భారత సుప్రీంకోర్టు 1992లో ఇందిరా సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో 50% పరిమితిని నిర్దేశించింది. తెలంగాణలో కాంగ్రెస్ 2023 ఎన్నికల్లో బిసిలకు కామారెడ్డి డిక్లరేషన్‌లో 42% రిజర్వేషన్ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ వ్యాప్తంగా కులగణన నిర్వహించి రాష్ట్ర జనాభా 3.70 కోట్లని తెలిపింది. దేశంలో రిజర్వేషన్ పెంపు అంశం తెర మీదకు వచ్చినపుడు అందరికీ తమిళనాడులో అమలవుతున్న రిజర్వేషన్ విధానం గుర్తుకు వస్తుంది. కానీ అక్కడ ఈ అంశాన్ని రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్‌లో చేర్చడం వల్ల న్యాయ సమీక్షకు అతీతంగా మారింది. 2007లో వచ్చిన ఐ.ఆర్ కోయల్హో కేసులో సుప్రీం కోర్టు తీర్పు చెబుతూ 9 వ షెడ్యూల్‌లో చేర్చిన అంశాలు రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విరుద్ధంగా ఉండరాదని, అవి న్యాయ సమీక్షకు అతీతం కావని పేర్కొంది. రిజర్వేషన్ పెంపు అంశం కేంద్ర పార్లమెంటు అధికార పరిధిలో రాజ్యాంగ సవరణతో ముడిపడి ఉంటుంది. దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కుల గణన కూడా నిర్వహించనున్నట్లు కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో ఈ ప్రభావం రిజర్వేషన్ల పై ఏ విధంగా ఉండబోతుందో అన్నదానికి కాలమే సమాధానం చెప్తుంది.

### కాల్పుల విరమణ ఇలా..

## ఎట్టకేలకు సీజ్‌ఫైర్‌కు ఓకే

న్యూఢిల్లీ : గతనెల 22న జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య పరిస్థితులు మారాయి. ఈ దాడికి ప్రతీకారంగా భారత్ ఎలాంటి చర్యలు తీసుకోబోతుందన్న చర్చలు తీవ్రంగా మారాయి. భారత ప్రధాని మోడీ.. భద్రత దళాల ఉన్నతాధికారులతో సమావేశాలు, చర్చలు జరిపారు. ఈనెల 7న తెల్లవారుజామున 1.05 గంటలకు భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టింది. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పిఒకె)లలోని ఉగ్రస్థావరాలను మట్టుబెట్టటమే లక్ష్యంగా భారత్ దాడులు చేసింది. 25 నిమిషాల్లో భారత దళాలు ఈ ఆపరేషన్‌ను ముగించాయి. ఆ తర్వాత భారత సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్ (డిజిఎంఒ).. పాక్ డిజిఎంఒ మేజర్ జనరల్ కాషిఫ్ అబ్దుల్లాకు ఫోన్ చేసి.. పాక్, పిఒకెలలోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడి చేసిందని 1.30 గంటలకు తెలియజేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సాయుధ దళాలు తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై 24 క్షిపణులను ప్రయోగించాయి. ఈ దాడులు కచ్చితమైనవి, తీవ్రతరం కానివనీ, పాక్ సైనిక ఆస్తులను లక్ష్యంగా చేసుకోలేదని ఉగ్రవాద మౌలిక సదుపాయాలను మాత్రమే ధ్వంసం చేశాయని భారత డిజిఎంఒ నొక్కి చెప్పారు. ఏప్రిల్ 22 ఘటన తర్వాత పాక్‌పై భారత చర్య ఎలా ఉండబోతున్నదన్న అంశంపై ప్రపంచ దేశాలు నిశితంగా పరిశీలించాయి. ఈ విషయంపై భారత్‌ను పలు ప్రపంచ దేశాలు సంప్రదించాయి. సరిహద్దు వెంబడి ఉగ్రవాద శిబిరాలు కొనసాగితే.. రెచ్చగొట్టే చర్యలకు బలమైన ప్రతిస్పందన ఉంటుందని భారత్ గతంలోనే స్పష్టం చేసింది. ఈనెల 1న భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్.. అమెరికా విదేశాంగ కార్యదర్శి, జాతీయ భద్రతా సలహాదారు మార్కో రూబియోతో ఫోన్‌లో మాట్లాడి ఇదే విషయాన్ని పునరుద్ఘాటించారు.

## నర్సింగ్ సేవల్లో అసమానతలు డబ్ల్యుహెచ్‌ఒ నివేదిక వెల్లడి



న్యూఢిల్లీ : తక్కువ, మధ్య తరగతి ఆదాయాలు కలిగిన దేశాలు నర్సులను గ్రాడ్యుయేట్ చేయడం, తమ ఆరోగ్య వ్యవస్థల్లో వారిని నియమించడం, నిలుపుకోవడంలో అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఓ) తన తాజా నివేదికలో పేర్కొంది. మానసిక ఆరోగ్యం, కార్మిక సంక్షేమం అనేవి ఆందోళనకరంగా వున్నాయని పేర్కొంది. అలాగే అంతర్జాతీయంగా నర్సింగ్ నియామకాల్లో నెలకొన్న అసమానతల వల్ల కీలకమైన ఆరోగ్య సేవలపై తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా పలు ప్రాంతాలు, దేశాల్లో నర్సుల సేవల లభ్యత విషయంలో అసమాతనలు అలాగే కొనసాగుతున్నాయని పేర్కొంది. ఇటువంటి పరిస్థితుల్లో నర్సుల ఉద్యోగాలను సృష్టించడానికి, కొనసాగించడానికి దేశీయంగా పెట్టుబడులను పెంచాల్సి వుందని 'స్టేట్ ఆఫ్ ది వరల్డ్స్ నర్సింగ్ 2025' నివేదికలో పేర్కొంది. అధిక ఆదాయం కలిగిన దేశాలతో పోలిస్తే తక్కువ ఆదాయం కలిగిన దేశాల్లో చాలా వేగంగా నర్సు గ్రాడ్యుయేట్లు పెరుగుతున్నారని నివేదిక పేర్కొంది. చాలా దేశాల్లో జనాభా వేగంగా పెరగడం, ఉపాధి అవకాశాలు తగ్గడం వల్ల నర్సుల గ్రాడ్యుయేషన్ రేటులో కష్టపడి సాధించిన ప్రగతి మెరుగైన రీతిలో కనిపించడం లేదని నివేదిక పేర్కొంది. దీన్ని పరిష్కరించడానికి, దేశాలు ఉద్యోగాలను సృష్టించాలి, అప్పుడే గ్రాడ్యుయేట్లను ఆరోగ్య వ్యవస్థల్లోకి మిళితం చేయడానికి వీలు వుంటుందన్నారు. తద్వారా పని పరిస్థితులు కూడా మెరుగవుతాయన్నారు. ఇక అధిక ఆదాయ దేశాలు ఎక్కువ సంఖ్యలో రిటైరయ్యే నర్సుల పరిస్థితులను ఎదుర్కొనడానికి కూడా సిద్ధం కావాల్సి వుంటుంది. విదేశాల్లో శిక్షణ పొందిన నర్సులపై ఆధారపడడాన్ని కూడా సమీక్షించుకోవాల్సి వుంటుందని నివేదిక పేర్కొంది. ఏ దేశాల నుండి నర్సులను నియమించుకుంటున్నామో ఆ దేశాలతో ద్వైపాక్షిక ఒప్పందాలను బలోపేతం చేసుకోవాల్సి వుందని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడుగురు నర్సుల్లో ఒకరు, అధిక ఆదాయం కలిగిన దేశాల్లో 23శాతం మంది నర్సులు విదేశీ నర్సులే అయి వుంటున్నారని సర్వేలో వెల్లడైంది. అంటే అంతర్జాతీయ వలసలపై అధికంగా ఆధారపడుతున్నామని తేలింది. దీనికి విరుద్ధంగా ఎగువ మధ్య తరగతి ఆదాయ దేశాల్లో విదేశీ నర్సులు ఎనిమిది శాతం కాగా, తక్కువ మధ్య తరగతి ఆదాయ దేశాల్లో ఒక శాతంగా, తక్కువ ఆదాయ దేశాల్లో 3శాతంగా వున్నారని వెల్లడైంది.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం ఇద్దరు భారతీయ విద్యార్థులు మృతి

అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు భారతీయ విద్యార్థులు మృతి చెందారు. మృతులను న్యూయార్క్‌లోని క్లీవ్‌ల్యాండ్ యూనివర్సిటీలో చదువుతున్న మానవ్ పటేల్ (20), సౌరవ్ ప్రభాకర్ (23) గా గుర్తించారు. ఈ ఘటనపై న్యూయార్క్‌లోని భారత కాన్సులేట్ ట్వీట్ ద్వారా సంతాపం వ్యక్తం చేసింది. పెన్సిల్వేనియాలో మే 10వ తేదీన మానవ్ పటేల్, సౌరవ్ ప్రభాకర్, మరో విద్యార్థి కలిసి కారులో బయటకు వెళ్లినప్పుడు ప్రమాదం జరిగింది. వీరి కారు వంతెనను ఢీకొట్టగా కారు నడుపుతున్న ప్రభాకర్, వెనుక సీటులో కూర్చున్న మానవ్ పటేల్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ముందు సీటులో కూర్చున్న మరో ప్రయాణికుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

## చైనా, అమెరికా డీల్ సుంకాలకు 90 రోజుల విరామం




జెనీవా : వాణిజ్య యుద్ధాన్ని నివారించడానికి ప్రపంచంలోనే రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనా పరస్పర సుంకాలను ప్రస్తుతానికి తగ్గించేందుకు అంగీకరించాయి. ఈ మేరకు జెనీవాలో జరిగిన వాణిజ్య చర్చలు ఫలప్రదమయ్యాయి. సుంకాల అమలును 90 రోజుల పాటు నిలిపివేస్తున్నామని రెండు దేశాలు సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశాయి. చైనా అధికారులతో చర్చల అనంతరం అమెరికా వాణిజ్య మంత్రి స్కాట్ బెస్సెంట్ విలేకర్లతో మాట్లాడుతూ, ప్రస్తుత టారిఫ్ రేట్లను గణనీయంగా తగ్గించాలని కూడా నిర్ణయించామని చెప్పారు. రెండు దేశాలు తమ సుంకాలను 115 శాతం మేర తగ్గిస్తాయని చెప్పారు. ఈ 90 రోజుల విరామ సమయంలో చైనా దిగుమతులపై సుంకాలను 145 శాతం నుండి 30 శాతానికి తగ్గించాలని అమెరికా నిర్ణయించింది. చైనా కూడా అమెరికా ఉత్పత్తులపై తాము విధించిన టారిఫ్‌లను 125 శాతం నుండి 10 శాతానికి తగ్గించేందుకు అంగీకరించింది. ఈ నిర్ణయాలు ఈ నెల 14వ తేదీ నుండి అమలులోకి వస్తాయి. '90 రోజుల విరామంపై మేము ఒక ఒప్పందానికి వచ్చాము. సుంకాల స్థాయిని గణనీయంగా తగ్గించాలని కూడా నిర్ణయించాము' అని బెస్సెంట్ పేర్కొన్నారు. చైనాతో చర్చలు నిర్మాణాత్మకంగా సాగాయని, రెండు దేశాలు తమ జాతీయ ప్రయోజనాలను ప్రదర్శించాయని చెప్పారు. సంతులన వాణిజ్యంలో ఇరు పక్షాలకు ఆసక్తి వుందన్నారు. ఆ దిశగా అమెరికా ముందుకు సాగుతుందన్నారు. భవిష్యత్తులో ఉద్రిక్తతలు తలెత్తకుండా నివారించేందుకు అమెరికా, చైనాలు సమర్థవంతమైన ప్రొటోకాల్స్‌ను ఏర్పాటు చేసుకున్నాయన్నారు. గత నెల 2వ తేదీ నుండి అమలు చేసిన టారిఫ్ యేతర ప్రతీకార చర్యలను కూడా నిలిపివేయాలని తాము భావిస్తున్నామని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

## కల్తీ మద్యం తాగి 14 మంది మృతి

పంజాబ్ : పంజాబ్‌లోని అమృత్‌సర్ జిల్లాలో ఉన్న మజితలో కల్తీ మద్యం తాగి 14 మంది మృతి చెందారు. మరో ఆరుగురు పరిస్థితి విషమంగా ఉంది. భంగలి, పటాల్‌పురి, మరారి కలాన్, తేరేవాల్, తల్వండి ఘుమాన్ అనే ఐదు గ్రామాలలో మరణాలు సంభవించాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రధాన నిందితుడు ప్రభత్ సింగ్ తో పాటు మరో ముగ్గురిని అరెస్టు చేసి విచారిస్తున్నారు. వారు ఈ మద్యం ఏ సంస్థల నుండి కొనుగోలు చేశాడనే దానిపై దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. వారిపై రెండు ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేశారు. అరెస్టు చేయబడిన ఇతర నిందితులలో ప్రధాన నిందితుడు ప్రభజీత్ సింగ్ సోదరుడు కుల్బీర్ సింగ్ అలియాస్ జగ్గు, సాహిబ్ సింగ్ అలియాస్ సరారు, మార్డి కలాన్ నివాసి గుర్జంత్ సింగ్, తిరెన్వాల్ నివాసి జీత భార్య నిందర్ కౌర్ లుగా గుర్తించారు.

## పోలీసుల నిఘా నీడలో ప్రపంచ సుందరీమణుల పర్యటన

**పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**






పోలీసుల భారీ భద్రతల నడుమ ప్రపంచ సుందరీ మణుల రేపటి పర్యటన కొనసాగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. తెలంగాణ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వర్డల్ పోటీలకు సంబంధించి హిరిటేజ్ పర్యటనలో భాగంగా ఈ రోజు హన్మకొండ, వరంగల్ నగరాల్లో పర్యటిస్తున్న ప్రపంచ సుందరీ మణుల భద్రత ఏర్పాట్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం పోలీస్ కమిష నరేట్ కార్యాలయములో సం బంధిత పోలీస్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వేయిస్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్, హరిత కాకతీయ ప్రాంతాల్లో సుందరీమణుల భద్రత కోసం తీసుకుంటున్న భద్రత చర్యలపై పోలీస్ కమిషనర్ సెక్టార్ వారిగా ఇంచార్జ్ పోలీస్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు, సుందరీమణులు బస్సులో ప్రయాణించే రోడ్డు మార్గంలో ఎలాంటి సమస్యలు రాకుండా తీసుకుంటున్న భద్రత ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్షా జరిపారు. ముఖ్యంగా సుందరీమణుల పర్యటనను పర్యవేక్షించడం కోసం వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ప్రస్తుతం వున్న సిసి కెమెరాలతో పాటు అదనంగా మరిన్ని సిసి కెమెరాలను ఏర్పాటు చేయాల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. ప్రపంచ సుందరీమణుల పర్యటన సందర్భంగా వారి భద్రత కోసం వరంగల్ పోలీస్ కమిషనరేట్ వేయి మందికి పైగా పోలీసులు ఇందుకు వినియోగించడం జరుగుతోందని.ఇందులో ముగ్గురు డిసిపిలు, ఒక అదనపు డిసిపిలు, 11ఏసిపిలు, 32మంది ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు 81ఏఎస్ఐ, హెడ్‌కానిస్టేబుళ్ళు 155 కానిస్టేబుళ్ళు 325, మహిళా పోలీస్ సిబ్బంది 106, హెూంగార్డ్స్ 210తో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజబుల్, డాగ్ స్క్వాడ్ విభాగాలకు చెందిన పోలీసులను వినియోగించడం జరుగుతోందని. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మన దేశంతో పాటు, తెలంగాణ కీర్తి ప్రతిష్టలు తీసుకవచ్చే రీతిలో అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తుండంతో ప్రతి పోలీస్ అధికారి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.

## సివిల్ ఇంజనీరింగ్ విభాగ పాఠ్య ప్రణాళిక అద్యక్షులుగా శ్రీకాంత్ నియామకం



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ సివిల్ ఇంజనీరింగ్ విభాగ పాఠ్య ప్రణాళిక అద్యక్షులుగా, వరంగల్ కాకతీయ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్సు (కిట్స్) కాలేజీ సివిల్ ఇంజనీరింగ్ విభాగ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. శ్రీకాంత్ ను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారి చేసారు. డాక్టర్ శ్రీకాంత్ ప్రస్తుత ఛైర్పర్సన్ డాక్టర్ సిహెచ్ రాధిక నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ ఎం.శ్రీకాంత్ ను అబినందించారు.

## రైల్వే జిఆర్‌పి నూతన సిఐ మర్యాదపూర్వకంగా కలిసిన రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

కాజిపేట్ రైల్వే జిఆర్పి సీఐగా నూతన బాధ్యతలు స్వీకరించిన వడ్డే నరేష్ కుమార్ ని రైల్వే మజ్దూర్ యూనియన్ ఘనంగా శాలువాలతో పూల బొకేలతో సన్మానించారు జిఆర్పిసిఐగా నూతన బాధ్యతలు స్వీకరించిన వడ్డే నరేష్ కుమార్ మాట్లాడుతూ 24 %ఇ%7 అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాజీపేట టెక్నికల్ బ్రాంచ్ సెక్రటరీ ఆర్ సమ్మయ్య, ఇంజనీరింగ్ బ్రాంచ్ సెక్రటరీ రాజేందర్ ,యూత్ ప్రెసిడెంట్ ముత్యాల విజయ్ ప్రవీణ్ జడల శ్యామ్. ఈ కార్యక్రమంలో పాల్గొని సిఐ ని ఘనంగా సన్మానించారు.



# ప్రజలందరి సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పేదల ప్రభుత్వం**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**మహబూబాబాద్ జిల్లా (బయ్యారం) జై భీమ్ న్యూస్**



ఈనెల 18న ఇందిరా గిరి జల సౌర వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు.గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు ప్రతి పథకం ప్రజల మంచి కోసం తీసుకొస్తున్న ప్రజా ప్రభుత్వం అని ప్రజలు గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని లక్ష్మీనరసింహపురంలో 33/11 కె వి విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసిన అనంతరం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నాం అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నట్లు తెలిపారు. గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వివరించారు. అటవీ హక్కుల చట్టం కింద ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వీలు కల్పించదని అన్నారు.గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట లోని చెంచు కాలనీలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించబోతున్నాం అని వివరించారు. ఈ పథకం కింద 12,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు గిరిజనులకు ఆదాయం వచ్చేలా ఉద్యానవన శాఖతో ప్రణాళికలు సిద్ధం చేసినట్టు వివరించారు.ఈ పథకం కింద ప్రతి గిరిజన రైతుకు సోలార్ విద్యుత్ పంపుసెట్టు, స్ప్రింక్లర్లు, అవకాడో, పామ్ ఆయిల్ వంటి మొక్కలు ఉచితంగా అందజేస్తాం అన్నారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే మన జీవితాలు మెరుగవుతాయి, దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తెలంగాణ ఎదుగుతుందని పోరాటం చేశామని గుర్తు చేశారు. వనరులు, ఆర్థిక సంపద తెలంగాణ ప్రాంత ప్రజలు వాడుకుంటే వారికి మేలు జరుగుతుందని సోనియాగాంధీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసిందని అన్నారు. ఈ రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ నిరంతరం కృషి చేస్తుంది అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశాం, 22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించబోతున్నాం, గిరిజన నియోజకవర్గాల్లో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ఈ పథకం దేశ చరిత్రలోనే ఓ రికార్డు అన్నారు. ఇంటికో ఉద్యోగం అని 10 సంవత్సరాల కాలంలో ఒక్కసారి కూడా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేకపోయారు కానీ మేం అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించాం, ఏడాదిన్నర కాలంలో 57, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు యువతను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం అనే స్వయం ఉపాధి పథకాన్ని తీసుకు వచ్చాం. 5 లక్షల మంది నిరుద్యోగులు వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్ల నిధులు ఖర్చు చేయనున్నాం. జూన్ 2న నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాసం శాంక్షన్ లెటర్లు అందజేస్తాం అన్నారు. రైతు భరోసా పథకానికి మరో రెండు వేలు అదనంగా జోడించి అందజేస్తున్నాం అన్నారు. ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం 21,500 కోట్లు ఖర్చు చేసాం అన్నారు. 13వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతినెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రంలో సగభాగంగా ఉన్న మహిళలు రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి, గుడికి, లేదా పిల్లల బడికి వెళ్లేందుకు ప్రతి మహిళ ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించింది, పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం అన్నారు. 200 యూనిట్ల లోపు వాడుకునేవారికి ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నాం అందుకు సంబంధించిన బిల్లును రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖకు చెల్లిస్తుందని ఈ పథకం ద్వారా ప్రతి గ్రామంలో 80 నుంచి 90 శాతం మంది కరెంటు బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేకుండా పోయింది అన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు అందిస్తూ వారి తరఫున 12,500 కోట్ల రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుంది అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులను మేము రాగానే ఆరు నెలల్లో పూర్తి అయ్యేవి, మూడు సంవత్సరాల్లో పూర్తి అయ్యేవి గుర్తించి నిధులు కేటాయించి వాటిని పూర్తి చేసే పనిలో పడ్డాం అన్నారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, వైరా శాసనసభ్యులు రామ్ దాస్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, విద్యుత్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేక, అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మచారి, సూపరిండెంట్ ఇంజనీర్ నరేష్, మూల మధుకర్ రెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి, అన్ని విభాగాల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నియంత్రణపై సమీక్ష





**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వరంగల్ జిల్లాలో డాక్టర్ సాంబశివరావు జిల్లా వైద్య శాఖ అధికారి వరంగల్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ హెచ్ఐవితో జీవిస్తున్నవారికి మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లా హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాలోని ఐసిటిసి, పిపిటిసి ,ఎఆర్టి, డిఎస్ ఆర్ సి, టిఎన్ జిఒస్ ద్వారా గత సంవత్సరంలో చేసిన హెచ్ఐవి పరీక్షలు కనుగొనబడ్డ హెచ్ఐవి పాజిటివ్ కేసులు యొక్క అంశాలను చర్చించి 114% సాధించిన వరంగల్ జిల్లా కౌన్సిలర్స్, స్వచ్ఛంద సంస్థలను అభినందనలు తెలియజేయడం జరిగింది. సరిఅయిన అవగాహనా తోటే హెచ్ఐవిని నిర్మూలించగలం అని పేర్కొంటూ ప్రతి ఒక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కూడా హెచ్ఐవి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. హెచ్ఐవితో జీవిస్తున్న ప్రతిఒక్కరు ఏఆర్టి మందులు తప్పనిసరిగా వాడే విధంగా చూడాలని స్వచ్ఛంద సంస్థలు బాధ్యతతో పనిచేయాలని ఆదేశించడమైనది. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఆచార్య, హనుమకొండ డీటీసీఓ డా. హిమబిందు, ఆర్ట్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా. సూర్య ప్రకాష్, ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీమతి స్వప్న మాధురి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఐసీటీసీ సూపెర్ వైజర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల దిష్టిబొమ్మను దగ్ధం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**కరీంనగర్ జిల్లా (హుజురాబాద్) జై భీమ్ న్యూస్**

హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా యూత్ కాంగ్రెస్ హుజరాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్ ఆధ్వర్యంలో ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మ దగ్ధం. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ రెడ్డి తెలంగాణ వచ్చిన తొలి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా వారు నిర్వహించిన బాధ్యతల వల్ల నేడు అనుభవిస్తున్న తెలంగాణ ప్రజల గోస వారికే చెందుతుందని వారు కేసీఆర్ గారి పై యుద్ధం చేస్తానని చెప్పి ఆలయ భూములను ఆక్రమించిన కేసులో ఎక్కడ జైల్లోకి వెళ్లాల్సి వస్తుందని భారతీయ జనతా పార్టీ లోకి మారి బాగా మాసిన బురద బట్టలు వాషింగ్ మిషన్ లో వేస్తే ఎలా తెల్లబడతాయో బిజెపి పార్టీలో మారిన తర్వాత నేను అలానే ఉన్నాను అని భ్రమ పడుతున్న.... నాపైన ఎటువంటి అవినీతి మరకలేదు అని నేడు రాష్ట్ర అభివృద్ధికి గడిచిన కొన్ని సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపుల్లో గాడిది గుడ్డు సున్నా ప్రవేశపెడుతోంది తెలంగాణ ప్రజలు గమనిస్తున్న తీరును వారు ఎలా మభ్య పెట్టాలో తెలియక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బురదజల్లే వ్యాఖ్యలు చేయడం మానుకొని తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ప్రభుత్వం ఇవ్వవలసిన నిధులపై గట్టిగా మాట్లాడి దమ్ము ధైర్యం ఉంటే నిధులు తీసుకురావాలని డిమాండ్ చేస్తూ మరొక మారు ముఖ్యమంత్రి పై గాని రాష్ట్ర మంత్రులపై గాని అనుచిత వ్యాఖ్యలు చేసినట్లయితే మా యూత్ కాంగ్రెస్ నాయకులు మిమ్మల్ని రోడ్ల మీద తిరగకుండా చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్ యూత్ మండల ఉపాధ్యక్షులు మేకల రాజ్ కుమార్, చల్లూరి విష్ణు వర్ధన్, సంపంగి అరుణ్, ప్రధాన కార్యదర్శి పంజాల రాజు యూత్ కాంగ్రెస్ నాయకులు గోస్కుల మధుకర్ బన్నీ, సంపత్, ఏనుగుల బన్నీ, కృష్ణంరాజు, సాయి, అజయ్, ప్రదీప్, జాన్సన్, సాయి, హర్ష,శ్రీకాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చట్టాలను అడ్డుకోవాలి

**సాంకేతిక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ వుల్లా శ్రీనివాస్**
**20న జరిగే దేశ వ్యాప్త కార్మిక సమ్మెకు మద్దతు**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను అడ్డుకోవాలని సాంకేతిక అఖిల భారత విశ్వవిద్యాలయ ఉద్యోగుల సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు, కేయూ సాంకేతిక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ వుల్లా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం కేయూ సాంకేతిక ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఉద్యోగుల సమావేశం జరిగిం ది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ పుల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగ కార్మిక సంఘాల ఐక్యంగా నిర్వహిస్తున్న మే 20 దేశ వ్యాప్తిత సమ్మెకు కేయూ సాంకేతిక ఉద్యోగుల సంఘం తరుపున సంపూర్ణ మద్దతు! ప్రకటించినట్లు వెల్లడించారు. తమ సంఘం నేతృత్వంలో సమ్మెలో భాగంగా మే 20న కేయూ పరిపాలన భవనం ఎదుట మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలుపుతామని పేర్కొన్నారు. కేంద్ర ఉద్యోగ, కార్మిక విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయని చెప్పారు. కేంద్రంలో గతంలో ఉన్న 29 కార్మిక అనుకూల చట్టాలను రద్దు చేసిందన్నారు. 4 కొత్త కార్మిక నిర్బంద చట్టాలు తెచ్చిందన్నారు. గతంలో 10 మం ది పనిచేసే సంస్థలకు బోనస్, పీఎఫ్, గ్రాట్యూటీ సదుపాయాలను వర్తించేవన్నారు. తాజా చట్టాలతో 100 పనిచేసే సంస్థలకు బోనస్, పీఎప్, గ్రాట్యూటీ అందే విధంగా నిబంధనలు రూపొందించారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో 7 గురు కార్మికులతో సంఘాలను ఏర్పాటు చేసుకునే వీలుండగా తాజాగా 100 మంది ఉంటేనే సంఘాలను ఏర్పాటు చేసే అవకాశాలున్నాయని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్మిక హక్కుల ఉల్లంఘనలతో పాటు కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపడుతున్న సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కేయూ సాంకేతిక ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ ఎన్. రాము, గౌరవ అధ్యక్షుడు వి. నందయ్య, కోశాధికారి వి. ప్రేమాసాగర్, జాయింట్ సెక్రటరీ వై బాబు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా డెయిరీ ఏర్పాటుతో మహిళల ఆర్థికాభివృద్ధి





**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పరకాల నియోజకవర్గంలోని దామెరలో మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు మహిళా డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మహిళా సొసైటీలో పరకాల నియోజకవర్గం లోని మహిళా రైతులకు శిక్షణ కార్యక్రమానికి హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముల్కనూర్ సొసైటీ ద్వారా పాడి రంగంలో మహిళలు ఏ విధంగా పురోభివృద్ధి సాధిస్తున్నారనే వివరాలను నిర్వాహకులను ఎమ్మెల్యే, కలెక్టర్లు అడిగి తెలుసుకున్నారు. మహిళా రైతులకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను గురించి సొసైటీ నిర్వాహకులు ఎమ్మెల్యే, కలెక్టర్లకు వివరించారు. అనంతరం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహిళా డెయిరీ గురించి తెలుపుతూ 6 మండలాలలోని మహిళా రైతులతో డెయిరీని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇందుకు గాను 53 కోఆపరేటివ్ సంఘాలను రిజిస్ట్రేషన్ చేయించినట్లు పేర్కొన్నారు. ఏర్పాటు చేయనున్న డెయిరీని నిర్వహించే విధంగా పాల డెయిరీని గత కొన్నేళ్లుగా స్ఫూర్తిదాయకంగా, విజయవంతంగా నిర్వహిస్తున్న ముల్కనూరు డెయిరీ ద్వారా శిక్షణ ఇస్తునట్లు పేర్కొన్నారు. త్వరలో దామెర మండలం లో డెయిరీ ఏర్పాటు చేస్తునట్టు తెలిపారు. మహిళా రైతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పాల డెయిరీ ద్వారా కల్తీ లేని స్వచ్ఛమైన పాలు సరఫరా చేయడం, మహిళలని వ్యాపారరంగంలో ముందుకు తీసుకెళ్ళాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. డెయిరీ ఏర్పాటు ద్వారా మహిళల ఉపాధి కల్పనకు సాధ్యమవుతుందని తెలిపారు. 6 మండలాలలో పాడిపశువుల సర్వే, పాల దిగుబడుల సర్వే పూర్తయి నట్టు తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ వరంగల్ జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు మేన శ్రీను, కౌసల్య దేవి, ఇతర అధికారులు, మహిళా రైతులు పాల్గొన్నారు.



# ఇస్లామియా కాలేజ్ గ్రౌండ్‌లో ఈనెల 18న ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సభ

**ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, మంత్రి కొండా సురేఖలకు ఆహ్వానం**

**వరంగల్ జై భీమ్ న్యూస్**

కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం 2025కు వ్యతిరేకంగా వక్స్ బచావో దస్తూర్ బచావో పేరుతో వరంగల్ లోని ఇస్లామియా కాలేజ్ గ్రౌండ్ లో ఈనెల 18వ తేదీన ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యుడు మౌలానా ఫసియుద్దిన్ పిలుపునిచ్చారు. ఈ యొక్క బహిరంగ సభకి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావుని, గౌరవ మంత్రివర్యులు కొండా సురేఖని ఉర్సు దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా ఆహ్వానించడం జరిగింది. ఈ బహిరంగ సభకు సంబంధించిన వసతుల కోసం కమిటీ సభ్యులు కొండా మురళీధర్ రావుకి విన్నవించడం జరిగింది. వెంటనే స్పందించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులతో మాట్లాడి కావలసిన వసతులను ఏర్పాటు చేయాలని తెలిపారు.



## టీజీ ఎడ్.సెట్ -2025 ప్రవేశ పరీక్షా రిజిస్ట్రేషన్, సబ్మిషన్‌కి గడువు పెంపు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

విద్యార్థులు, తల్లితండ్రుల విజ్ఞప్తి మేరకు తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించు టీజీ ఎడ్.సెట్ %-%2025 ప్రవేశ పరీక్షా రిజిస్ట్రేషన్, సబ్మిషన్ (ఆన్లైన్) గడువును ఎటువంటి అపరాధ రుసుము లేకుండా మే 20వ తేది (గురువారం) వరకు పోడిగిస్తునట్టు, టిజీ ఎడ్.సెట్ %-%2025 కన్వీనర్ ఆచార్య బి. వెంకట్ రామ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.


OFFICE OF THE CONVENER
TG Ed.CET-2025
Prof. B. Venkatram Reddy
Convener & Professor of Physics

Date:13/05/2025

PRESS NOTE

Extension of Last Date for Registration and Submission of Online Application for TG Ed.CET – 2025

In view of the requests received from Students, Parents and other Stakeholders, the last date for Registration and Submission of Application for TG Ed.CET-2025 without Late Fee has been extended up to 20.05.2025 (Tuesday). The interested candidates are advised to apply at the earliest.

Place: Warangal
Date: 13th May,2025

Sd/-
Convener
TG Ed.CET-2025


## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నలుగురికి జైలుశిక్ష పలువురికి జరిమాన



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గౌరవ వరంగల్ పోలీస్ కమీషనర్ సంప్రీత్ సింగ్ ఐపీఎస్, టీ. సత్యనారాయణ ఏసీపీ పర్యవేక్షణలో డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన(37) మంది వ్యక్తులను, గౌరవ మేజిస్ట్రేట్ అబ్బోజు వేంకటేశం ఎదుట హాజరు పరచగా గుండె కరుణాకర్ (36) తండ్రి సంజీవ కాశిబుగ్గ, వరంగల్, చిక్కుడు సమ్మయ్య (45) తండ్రి బుచ్చయ్య నమిలిగొండ, జనగామ, బోడకుంట్ల విద్యాసాగర్(45) తండ్రి లింగయ్య, పెరుకావాడ, వరంగల్, పల్లకొండ రాజేందర్(37) తండ్రి ఫకీరు, ఇటుకాలపల్లి, వరంగల్ లకు (2) రోజుల జైలు శిక్షపడగా హుజురాబాద్ సబ్ జైలుకు పంపి, మిగత (33) మంది వ్యక్తులకు 39,000/-రూపాయల జరిమానా విధించారు. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన (01) వ్యక్తులను కోర్టులో హాజరు పర్చగా వారికి 500/- రూపాయల జరిమానాను విధించారని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె రామకృష్ణ తెలిపారు.

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంపాల పద్మా రెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

నాచారంకు చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంపాల పద్మా రెడ్డి అనారోగ్యంతో మంగళవారం ఉదయం స్వర్గస్తులయ్యారు, నాచారం హెచ్ఎంటి కాలనీ నుండి మల్లాపూర్ వైకుంఠధామంకు అంతిమ యాత్ర కొనసాగింది, ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, మాజీ మేయర్ బండ కార్తీక చంద్రా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బేతి శుభాష్ రెడ్డి, ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు మల్లా రెడ్డి, కార్పొరేటర్ లు శాంతి సాయిజెన్ శేఖర్, శ్రీవాణి వెంకట్ రావు, తడూరి శ్రీనివాస్ పలువురు నాయకులు నివాళులు అర్పించారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

కేయూసి పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మగ వ్యక్తి కోమటిపల్లి రైల్వే గేటు సమీపంలో చనిపోయి ఉన్నాడు. మృతుని వయిస్సు అందాదా 25-30 సంత్సరాలు కలిగి ఉంటాడు. ఎవరైనా గుర్తు పట్టినచో ఈ నంబర్స్ కు ఫోన్ చేయగలరు. ఎస్ హెచ్ ఒ కేయూసి పోలీస్ స్టేషన్ 8712685115, పి. శ్రీకాంత్ ఎస్ఐ 8712685089, పోలీస్ స్టేషన్ కేయూ 871285004 నంబర్స్ కు ఫోన్ చేయగలరని ఇన్స్పెక్టర్ రవి కుమార్ తెలిపారు.

# క్రమంగా దిగి వస్తున్న పసిడి, వెండి ధరలు..



అంతర్జాతీయ మార్కట్ ప్రభావం దేశీయంగా పడుతుంది. డాలర్ మారకం ఆధారంగా పసిడి ధరలు ఉంటాయి. ఈ నేపథ్యంలో దేశీయంగా బంగారం ధరలు స్థిరంగా ఉండడం లేదు. అయితే ఇప్పుడిప్పుడే వాణిజ్య యుద్ధ భయాలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు భారీగా దిగివస్తున్నాయి. దీంతో దేశీయంగా కూడా పసిడి ధర పరుగుకి కళ్ళెం పడింది. క్రమంగా దిగి వస్తుంది. ఇదే బాటలో వెండి కూడా పయనిస్తూ.. రోజు రోజుకీ దిగి వస్తుంది.అంతర్జాతీయ మార్కట్ ప్రభావం దేశీయంగా పడుతుంది. డాలర్ మారకం ఆధారంగా పసిడి ధరలు ఉంటాయి. ఈ నేపథ్యంలో దేశీయంగా బంగారం ధరలు స్థిరంగా ఉండడం లేదు. అయితే ఇప్పుడిప్పుడే వాణిజ్య యుద్ధ భయాలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు భారీగా దిగివస్తున్నాయి. దీంతో దేశీయంగా కూడా పసిడి ధర పరుగుకి కళ్ళెం పడింది. క్రమంగా దిగి వస్తుంది. ఇదే బాటలో వెండి కూడా పయనిస్తూ.. రోజు రోజుకీ దిగి వస్తుంది. ఈరోజు మంగళవారం మే 13 వ తేదీన తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన నగరమైన హైదరాబాద్ లో ప్యూర్ గోల్డ్ అంటే 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.96,870లు గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 88,790లు గా కొనసాగుతోంది. అయితే ఇవే ధరలు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన రాజమండ్రి, విశాఖ పట్నం, విజయవాడ, పొద్దుటూరు, వరంగల్ ల్లో కూడా కొనసాగుతున్నాయి. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. దేశ ఆర్ధిక రాజధాని ముంబయిలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88 940లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 97,020లు గా కొనసాగుతోంది. కోల్ కతా లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. బెంగళూరు లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. కేరళ లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. బంగారం బాటలోనే పయనిస్తూ వెండి ధరలు కూడా దిగి వస్తున్నాయి. వరసగా కొన్ని రోజులుగా వెండి ధర నేల చూపు చూస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ మార్కెట్ లో నిన్నటి తో పోలిస్తే ఈ రోజు కిలో వెండి ధర వంద రూపాయలు తగ్గింది. దీంతో ఈ రోజు కిలో వెండి ధర రూ. 1,08,900లు గా కొనసాగుతోంది.

# మీ సేవలు అందించండి అమెరికా ఒత్తిడితోనే

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సన్నిహితుడైన ఎలన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ కంపెనీ త్వరలో మన దేశంలో కార్యకలాపాలు ప్రారంభించబోతోంది. స్టార్‌లింక్‌కు ఆహ్వానం పలుకుతూ కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ నుండి ఓ లేఖ పంపారు. భారత ప్రభుత్వ నూతన జాతీయ భద్రతా మార్గదర్శకాలను పాటించేందుకు స్టార్‌లింక్ అంగీకరించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. స్టార్‌లింక్ ప్రవేశాన్ని అనుమతిం చాల్సిందిగా సుంకాలు విధించిన కొన్ని దేశాలపై అమెరికా ఒత్తిడి చేసిందని విదేశాంగ శాఖ వర్గాలను ఉటంకిస్తూ వాషింగ్టన్ పోస్ట్ పత్రిక తెలియజేసింది. స్టార్‌లింక్ దరఖాస్తు కొంతకాలంగా పరిశీలనలో ఉన్నదని అధికార వర్గాలు చెబుతున్నాయి. గత వారం సవరించిన భద్రతా నిబంధనలు విడుదలైన తర్వాత వాటికి ఆ కంపెనీ అంగీకరించడంతో వెంటనే అనుమతులు లభించాయి. ఉపగ్రహ ఇంటర్నెట్ ప్రొవైడర్ల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన భద్రతా నిబంధనల ప్రకారం%ా% వారు తమ వద్ద ఉన్న సమాచారాన్ని భారత సరిహద్దుల లోపలే ఉంచుకోవాలి. బయటకు పంపకూడదు. విదేశీ టర్మినల్స్ లేదా ఫెసిలిటీలకు యూజర్ కనెక్షన్లను అనుసంధానం చేయడాన్ని నిషేధించారు. సంప్రదింపుల సమయంలో స్టార్‌లింక్ రెండు అంశాలపై అయిష్టత వ్యక్తం చేసింది. అంతర్జాతీయ సరిహద్దుల వద్ద టెర్మినల్స్‌ను పర్యవేక్షించడం, శాట్‌కామ్ కంపెనీలలో భారతీయులకు మెజారిటీ వాటాలు ఇవ్వడం%ా% ఈ రెండు నిబంధనలను స్టార్‌లింక్ ఇష్టపడలేదు. దీంతో ఆ రెండింటినీ ప్రభుత్వం తొలగించిందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.



# ఆరు ప్రధాన నగరాలకు విమానాలు రద్దు..!

భద్రతా కారణాల దృష్ట్యా ఎయిర్ ఇండియా మే 13, 2025న జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌లకు వెళ్లే అన్ని విమానాలను రద్దు చేసింది. ఇటీవలి పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భారతదేశం–పాకిస్తాన్ ఉద్రిక్తతల తర్వాత ఈ విమానాశ్రయాలన్నీ ఇటీవల తిరిగి ప్రారంభమయ్యాయి. పాకిస్తాన్‌తో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో, భారత విమానయాన సంస్థలు ప్రయాణీకులకు కీలక సూచనలు జారీ చేశాయి. భద్రతా కారణాల రీత్యా పలు విమానాలు రద్దు చేస్తున్నట్లు తెలిపింది. అలాగే, ప్రయాణీకులు చెక్ ఇన్ కోసం మూడు గంటలు ముందుగానే ఎయిర్ పోర్ట్‌కు చేరుకోవాలని ఎయిర్ ఇండియా ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. భారత్ – పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నందున, దేశవ్యాప్తంగా విమానాశ్రయాలలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ నేపథ్యంలో 75 నిముషాల ముందే చెక్ ఇన్ క్లోజ్ అవుతుందని ఎయిర్ ఇండియా తెలిపింది. ప్రయాణీకులు భద్రతా తనిఖీలు చెక్ ఇన్ ఫార్మాలిటీస్ పూర్తి చేసుకోవడానికి సమయానికి ముందే తమ తమ విమానాశ్రయాలకు చేరుకోవాలని ఎయిర్ ఇండియా, ఇండిగోతో పాటు స్పైస్‌జెట్ విజ్ఞప్తి చేశాయి. మే 13న జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే విమానాలను ఎయిర్ ఇండియా రద్దు చేసింది. సోమవారం రాత్రి 11:38 గంటలకు సోషల్ మీడియా పోస్ట్‌లో ఎయిర్ ఇండియా కంపెనీ ఒక ప్రకటనలో, కొత్త పరిణామాల దృష్ట్యా, ప్రయాణికుల భద్రతను అత్యంత ప్రాధాన్యతగా పరిగణిస్తున్నామన్నారు. జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే విమానాలను మే 13, 2025న రద్దు చేసినట్లు తెలిపింది. తమ బృందం పరిస్థితిని చురుగ్గా పర్యవేక్షిస్తోందని ఎయిర్‌లైన్ తెలిపింది. భారత్–పాకిస్తాన్ మధ్య సైనిక వివాదం నేపథ్యంలో తాత్కాలికంగా మూసివేసిన తర్వాత సోమవారం పౌర విమానాల కోసం తిరిగి తెరిచిన విమానాశ్రయాలలో ఈ ఆరు విమానాశ్రయాలు ఉన్నాయి. అమృత్‌సర్‌లో ముందుజాగ్రత్త బ్లాక్‌అవుట్ చర్యలు అమలు చేసిన తర్వాత సోమవారం సాయంత్రం అమృత్‌సర్‌కు వెళ్లే ఇండిగో విమానం దేశ రాజధానికి తిరిగి వచ్చిందని వర్గాలు తెలిపాయి. భారత్–పాక్ మధ్య కాల్పుల విరమణ తర్వాత, పరిస్థితి మెరుగుపడింది. విమానాశ్రయం మరోసారి కార్యకలాపాలతో సందడిగా మారింది. అయినప్పటికీ జమ్మూ, శ్రీనగర్, లేహ్, జోధ్‌పూర్, అమృత్సర్, భుజ్, జామ్‌నగర్, చండీగఢ్, రాజ్‌కోట్‌లకు విమానాలు మే 13 నుండి తిరిగి ప్రారంభమవుతాయని ఎయిర్ ఇండియా ట్వీట్ చేసింది.




## దలాల్ స్ట్రీట్ జిగేల్ పెరిగిన రూ.16 లక్షల కోట్ల సంపద

భారత్, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం దలాల్ స్ట్రీట్‌ను జిగేల్ మనిపించింది. మరోవైపు అమెరికా, చైనా వాణిజ్య చర్చలు, రష్యా,ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణ చర్చల్లో పురోగతి అంశాలు ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని నింపాయి. ఈ నేపథ్యంలోనే సోమవారం బిఎస్ఇ సెన్సెక్స్ 2975 పాయింట్లు లేదా 3.7 శాతం పెరిగి రూ.82,429.90కి చేరింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ916 పాయింట్లు లేదా 3.8 శాతం లాభంతో 24,925 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 3000 పైగా పాయింట్లు పెరిగింది. 2024 డిసెంబర్ 16 తర్వాత సూచీలు ఈ స్థాయిని చేరుకోవడం ఇదే తొలిసారి. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీ మార్కెట్ కాపిటలైజేషన్ రూ.16 లక్షల కోట్లు పెరిగి రూ.432 లక్షల కోట్లకు చేరింది. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు చల్లారాడంతో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపారు. సెన్సెక్స్ శు క్రవారం ముగింపు 79,454తో పోల్చితే సోమవారం ఉదయం 80,804 వద్ద ప్రారంభమైన సూచీ.. ఏ దశలోనూ వెనక్కి తగ్గలేదు. ఇంట్రాడేలో 3,000 పాయింట్లకు పైగా లాభంతో 82,495.97 వద్ద గరిష్ఠాన్ని తాకింది. బిఎస్ఇ మిడ్ క్యాప్ 3.85 శాతం, స్మాల్ క్యాప్ 4.18 శాతం చొప్పున లాభపడ్డాయి. నిఫ్టీలో అన్ని రంగాలు పరుగులు పెట్టాయి. ఐటి, రియాల్టీ సూచీలు ఏకంగా 6.7 శాతం, 5.9 శాతం చొప్పున రాణించాయి. లోహ, ఎనర్జీ, బ్యాంకింగ్, కన్స్యూమర్ డ్యూరెబుల్స్, ఆయిల్ అండ్ గ్యాస్, ఎఫ్ఎంసిజి రంగాలు 5.8 శాతం వరకు పెరిగాయి. గడిచిన ఐదేళ్లలో ఒక్కరోజులో ఈ స్థాయిలో పెరగడం ఇదే తొలిసారి. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంక్ మినహా మిగిలిన షేర్లు లాభాలు చవిచూశాయి. ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, ఎటర్నల్, టెక్ మహీంద్రా షేర్లు గరిష్టంగా 7.6 శాతం వరకు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ చమురు 65 డాలర్లుగా, బంగారం ఔన్సు 3222 డాలర్ల వద్ద నమోదయ్యాయి. భారత్, పాకిస్థాన్ మధ్య శనివారం కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడం మార్కెట్లకు కలిసివచ్చిందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు అమెరికా, చైనా మధ్య వాణిజ్య వివాదం ఓ కొలిక్కి రావడం, ఎఫ్ఐఐ కొనుగోళ్ల మద్దతతు ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని నింపిందన్నారు.



## కిమ్స్ హాస్పిటల్స్ లాభం రూ 106 కోట్లు

కృష్ణా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లిమిటెడ్ (కిమ్స్ హాస్పిటల్స్).. గడచిన ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన చివరి త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ.801 కోట్ల మొత్తం ఆదాయంపై రూ.106 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఆదాయం రూ.637 కోట్లుగా ఉండగా లాభం రూ.72 కోట్లుగా ఉంది. మార్చితో ముగిసిన పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను రూ.3,067 కోట్ల మొత్తం ఆదాయంపై రూ.415 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరం అన్ని రకాలుగా బాగుందని, కేరళలో కొత్త హాస్పిటల్‌ను ప్రారంభించటంతో పాటు వివిధ ప్రాంతాల్లో కొత్త యూనిట్లను అందుబాటులోకి తీసుకురావటం ఎంతగానో కలిసి వచ్చిందని కిమ్స్ హాస్పిటల్స్ సీఎండీ బీ భాస్కర్ రావు తెలిపారు. కాగా ఈ ఏడాది ఏప్రిల్‌లో మహారాష్ట్రలోని థానేలో కొత్త హాస్పిటల్‌ను ప్రారంభించగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో బెంగళూరులో రెండు కొత్త యూనిట్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు.




## కెనరా బ్యాంక్ ఉద్యోగులు భళా..

ప్రభుత్వ రంగంలోని కెనరా బ్యాంక్ ఉద్యోగులు డిపాజిట్ల సమీకరణలో భళా అనిపించుకున్నారు. డిపాజిట్ల వృద్ధి లేమితో సతమతమవుతున్న కెనరా బ్యాంకు చేపట్టిన వినూత్న కార్యక్రమంలో భాగంగా కేవలం 10 వారాల్లోనే రూ.16,700 కోట్లు సమీకరించారు. బ్యాంకులో పనిచేసే 82,000 మంది సిబ్బంది ఈ క్యాంపెయిన్‌లో పాల్గొని నిధుల సమీకరణ చేశారు. 2024 జనవరి 26న ప్రారంభమైన ఈ క్యాంపెయిన్‌లో తమ ఉద్యోగులు ఎంతో అంకితభావంతో పని చేశారని కెనరా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె సత్యనారాయణ రాజు తెలిపారు. కాసా లేదా రిటైల్ టర్మ్ డిపాజిట్ రూపంలో ఒక్కొక్కరూ రూ.10 లక్షలు తీసుకురావాలని కోరామన్నారు. కాసా బ్యాలెన్స్‌లలో కూడా స్థిరత్వం ఉన్నందున ఈ డ్రైవ్ మొత్తం వ్యాపారానికి సహాయపడిందని పేర్కొన్నారు. దీంతో కెనరా బ్యాంక్ బల్క్ డిపాజిట్లపై ఆధారపడటం కూడా తగ్గిందన్నారు.



# కోహ్లికి వెల్లువెత్తిన అభినందనలు

టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్ కోహ్లికి క్రీడా ప్రముఖులు అభినందనలు తెలుపుతున్నారు. క్రికెట్ దిగ్గజం సచిన్‌తో సహా పలువురు మాజీ క్రికెటర్లు, ప్రస్తుత ఆటగాళ్లు కోహ్లి సేవలను కొనియాడారు. అతనిలాంటి క్రికెటర్ చాలా అరుదుగా లభిస్తాడని సచిన్ పేర్కొన్నాడు. యువ క్రికెటర్లు తమ కలలను సాకారం చేసుకునేలా కోహ్లి వారసత్వాన్ని నిర్మించాడని ప్రశంసించాడు. భారత క్రికెట్‌పై చెరగని ముద్ర వేశాడని కొనియాడాడు. వీరేంద్ర సెహ్వాగ్, యువరాజ్ సింగ్, గౌతం గంభీర్, ద్రవిడ్, లక్ష్మణ్, కైఫ్, జహీర్ ఖాన్, హర్భజన్ తదితరులు సయితం కోహ్లిని ప్రశసంలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా కోహ్లి సతీమణి అనుష్క శర్మ పెట్టిన ఎమోషనల్ పోస్టు వైరల్‌గా మారింది. అనుష్క తన భర్త కోహ్లి గురించి భావోద్వేగ పోస్టును షేర్ చేసింది. అంద రూ రికార్డుల, మైలురాళ్ల గురించే మాట్లాడవచ్చు. నాకు మాత్రం నువ్వు దాచుకున్న కన్నీళ్లు.. ఎవరికి తెలియకుండా నీతో ను వ్వు చేసిన యుద్ధలు చిరకాలం గుర్తుండిపోతాయి. టెస్టు క్రికెట్‌పై నీకు న్న ప్రేమ, అంకిత భావాన్ని ఎప్పటికీ మరచిపోలేను. ప్రతి టెస్టు సిరీస్ తర్వాత నువ్వు ఎంతో గొప్పగా తిరిగి వచ్చేవాడివి. నువ్వు ఎదిగిన వి ధానాన్ని పక్కన ఉండి చూడడం తనకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తానని అనుష్క పేర్కొంది. ప్రతి ఆటగాడి కెరీర్‌లో ఏదో ఒకరోజు రిటైర్మెంట్ ఉంటుందని, నీవు టెస్టుల నుంచి రిటైర్ అవుతావని తెలు సు. ఆటలో నీవు సాధించనిది ఏదీ లేదని, టెస్టులకు గుడ్‌బై చెప్పేందుకు ఇదే మంచి సమయమని నీవు భావించి తీసుకున్న నిర్ణయాన్ని భార్యగా తాను గౌరవిస్తానని అనుష్క తన పోస్టులో తెలిపింది.



## రోహిత్ - విరాట్ స్థానాలను భర్తీ చేసేదెవరు?

దశాబ్దానికిపైగా టెస్ట్ క్రికెట్‌ను ఏలిన రోహిత్ – విరాట్.. ఆ ఫార్మాట్‌కి వీడ్కోలు పలికారు. దిగ్గజ ద్వయం రిటైర్మెంట్‌తో వాళ్ల స్థానాలను ఏ ప్లేయర్లతో భర్తీ చేయబోతున్నారు? ఇంగ్లండ్ సిరీస్‌లో వాళ్ల ఏ మేర రాణిస్తారు? ఇప్పుడిదే టాపిక్ స్పోర్ట్స్ సర్కిల్స్‌ని ఊపేస్తోంది. ఒకరు హిట్ మ్యాన్.. మరొకరు రన్‌మెషిన్.. వీరకొట్టుడు.. నాటుకొట్టుడు.. దంచికొట్టుడుకి కేరాఫ్ అడ్రస్.. వీళ్లిద్దరూ ఆడుతుంటే అభిమానికి పండుగే.. అయితే.. ఉన్నట్టుండి రోజుల వ్యవధిలో ఇద్దరూ లాంగ్ ఫార్మాట్‌కి వీడ్కోలు పలికారు. ఈ అనూహ్య నిర్ణయం క్రికెట్ లవర్స్‌ని డిసప్పాయింట్ చేసింది. దశాబ్దకాలంగా టీమిండియాకు మూలస్థంభాలుగా నిలిచారు రోహిత్, విరాట్. గతేడాది టీ20 ప్రపంచకప్ సాధించాక.. ముందుగా కోహ్లి ఆ తర్వాత రోహిత్ పొట్టి ఫార్మాట్‌కి రిటైర్మెంట్ ప్రకటించారు. టెస్ట్ క్రికెట్ విషయంలోనూ వీళ్లిద్దరూ దాదాపు ఒకే సమయంలో వీడ్కోలు పలికారు. అయితే వీళ్లిద్దరి విషయంలో బీసీసీఐ భిన్నంగా ప్రవర్తించిందనే ఆరోపణలు వస్తున్నాయి. గత కొంతకాలంగా టెస్ట్ ఫార్మాట్‌లో విఫలమవుతున్న రోహిత్ .. ఈనెల 7న సెలక్టర్లతో సమావేశమయ్యాడు. ఆ తర్వాత హఠాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఘోరంగా విఫలమైన రోహిత్.. ఐదో టెస్ట్‌లో స్వయంగా తప్పుకున్నాడు. ఇక భవిష్యత్ ప్రణాళికలో రోహిత్ లేడని బోర్డ్ చెప్పడంతో.. టెస్ట్ ఫార్మాట్ నుంచి తప్పుకున్నాడు. రోహిత్ తర్వాత కోహ్లీ కూడా తన వీడ్కోలు నిర్ణయాన్ని ప్రకటించాడు. దీంతో డెసిషన్ వెనక్కి తీసుకోవాలని బీసీసీఐ ఒత్తిడి చేసిందని తెలుస్తోంది. కానీ కోహ్లీ మాత్రం ససేమిరా అన్నాడట. ఇద్దరు స్టార్ ప్లేయర్ల విషయంలో బీసీసీఐ భిన్నంగా ప్రవర్తించిందన్న ఆరోపణలు మిన్నంటుతున్నాయి. దిగ్గజాల టెస్ట్ కెరీర్ ఒకే నెలలో ముగియడంతో భారత అభిమానులు నిరాశలో మునిగిపోయారు. వచ్చే నెల 20 నుంచి ఇంగ్లండ్‌లో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ప్రారంభంకానుంది. ఆ సిరీస్‌లో ఈ ద్వయం లేని లోటు ఏ ఆటగాళ్లతో భర్తీ చేస్తారనే చర్చ మొదలైంది. ఈ రేసులో పలువురు యంగ్‌స్టర్లు కనిపిస్తున్నారు. రెడ్‌బాల్ క్రికెట్‌లో సర్ఫరాజ్ అసాధారణ ప్రతిభ కనబరుస్తున్నాడు. మిడిల్ ఆర్డర్‌ను బలోపేతం చేయడానికి సర్ఫరాజ్ మంచి పోటీ ఇవ్వగలడు. ఇక జట్టు అవసరాల దృష్ట్యా కేఎల్ రాహుల్ ఏ స్థానంలోనైనా ఆడుతూ రాణిస్తున్నాడు. కొన్నిసార్లు ఓపెనర్‌గా మరికొన్నిసార్లు మిడిల్ ఆర్డర్‌లో.. ఇంకొన్ని సార్లు లోయర్ ఆర్డర్‌లో అదరగొడుతున్నాడు. కోహ్లీ రిటైర్మెంట్‌తో 4వ ప్లేస్‌లో ఆడటం దాదాపు ఖాయం కావొచ్చు. విరాట్ ప్లేస్‌ని శ్రేయస్ అయ్యర్‌తో భర్తీ చేస్తారనే టాక్ కూడా బాగా వినిపిస్తోంది. సాయి సుదర్శన్ ఐపీఎల్‌లో బాగా రాణిస్తున్నాడు.






## రోకో లేకుండా టెస్ట్ మ్యాచ్ ఆడనున్న టీం ఇండియా!

జనవరి 2022లో కోహ్లీ, రోహిత్ లేకుండా టీం ఇండియా టెస్ట్ ఆడిన సందర్భం అరుదైనది. ఇప్పుడు వీరిద్దరూ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ చెప్పడంతో, భారత జట్టు కొత్త శకానికి అడుగుపెడుతోంది. యువ ఆటగాళ్లు జైస్వాల్, గిల్ వంటి వారు కీలక బాధ్యతను స్వీకరించాల్సిన సమయం వచ్చింది. వారి నాయకత్వం, ప్రదర్శనతో భారత్ టెస్ట్ క్రికెట్‌లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించనుంది. జనవరి 2022లో దక్షిణాఫ్రికా పర్యటనలో జోహన్నెస్‌బర్గ్ వేదికగా జరిగిన రెండవ టెస్ట్ మ్యాచ్ భారత క్రికెట్ చరిత్రలో ఒక విశేష సంఘటనగా నిలిచింది. ఈ మ్యాచ్‌లో టీమ్ ఇండియా విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండా ఆడింది. అప్పటిదాకా భారత టెస్ట్ క్రికెట్‌లో ఈ ఇద్దరి ఉనికి లేకపోవడం చాలా అరుదైన సందర్భం. కోహ్లీకి ఎగువ వెన్నులో నొప్పి ఉండటం వల్ల అతను ఆ మ్యాచ్‌కు దూరమయ్యాడు, అలాగే రోహిత్ శర్మ హామ్‌స్ట్రింగ్ గాయం కారణంగా ఆ సిరీస్‌కు దూరమయ్యాడు. వీరి గైర్హాజరీలో కెఎల్ రాహుల్ జట్టుకు నాయకత్వం వహించాడు, కానీ భారత్ ఆ టెస్ట్‌ను ఏడు వికెట్ల తేడాతో కోల్పోయింది. ఆ తర్వాతి టెస్ట్‌లో కోహ్లీ తిరిగి వచ్చినా, అది అతని చివరి కెప్టెన్‌గా టెస్ట్ మ్యాచ్ కావడం విశేషం. అతని పదవీ విరమణతో పాటు, రోహిత్ శర్మకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించబడ్డాయి. ఇప్పుడు, కోహ్లీ–రోహిత్ ఇద్దరూ అధికారికంగా టెస్ట్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పడంతో, భారత జట్టు వారి ఉనికి లేకుండా టెస్ట్ క్రికెట్‌లో కొత్త శకానికి అరంగేట్రం చేయబోతోంది. వీరిద్దరూ దశాబ్దానికి పైగా భారత బ్యాటింగ్ లైనప్‌కు మద్దతుగా నిలిచారు, ఎన్నో విజయాల్లో కీలక పాత్ర పోషించారు. వారి రిటైర్మెంట్ తర్వాత, జట్టులో కేవలం పరుగుల కొరతే కాకుండా, వారి నాయకత్వం, అనుభవం, మైదానంలో ప్రేరణ వంటి అంశాల్లోనూ ఒక ఖాళీ ఏర్పడుతుంది. కోహ్లీ అగ్రహంతో కూడిన పోరాట స్ఫూర్తిని, రోహిత్ శాంతమైన నిర్ణయాత్మకతను జట్టుకు అందించారు. ఈ నేపథ్యంలో, జూలై 2025లో ఇంగ్లాండ్ పర్యటనకు సిద్ధమవుతున్న భారత జట్టు, కొత్త తరానికి బాధ్యతలను అప్పగించాల్సిన అవసరం ఉంది. యువ ఆటగాళ్లు యశస్వి జైస్వాల్, శుభ్‌మాన్ గిల్ వంటి వారు ఇప్పుడు టెస్ట్ ఫార్మాట్‌లో కీలకంగా మారాల్సి ఉంటుంది. వారిపై పెద్ద బాధ్యత ఉంది. కేవలం బ్యాట్‌తోనే కాకుండా, కొత్త తరం క్రికెటర్లకు మార్గదర్శకులుగా నిలవాల్సిన అవసరం ఉంది. కోహ్లీ, రోహిత్ శర్మ ముద్ర వదిలిన జాడలో, ఇప్పుడు వీరు కొత్త అధ్యాయాన్ని రాయాల్సిన సమయం ఆసన్నమైంది.




## కోహ్లీ రిటైర్మెంట్ పై ఎమోషనల్ అయిన మియాన్ భాయ్!

విరాట్ కోహ్లీ టెస్ట్ రిటైర్మెంట్‌కు మహ్మద్ సిరాజ్ ఇచ్చిన భావోద్వేగ నివాళి హృదయాలను తాకింది. "నా సూపర్ హీరోకి..." అంటూ ప్రారంభమైన అతని పోస్ట్, కోహ్లీతో ఉన్న బంధాన్ని ప్రతిబింబించింది. కోహ్లీ ఆటలోనే కాదు, జీవితంలోనూ తనకు మార్గదర్శకుడిగా ఉన్నారని సిరాజ్ తెలిపాడు. కోహ్లీ ప్రేరణ మరెన్నో తరాల క్రికెటర్లలో జీవించనుంది. భారత క్రికెట్‌కు ఒక శకం ముగిసింది. విరాట్ కోహ్లీ తన అద్భుతమైన టెస్ట్ కెరీర్‌కు వీడ్కోలు పలికిన క్షణం, క్రికెట్ ప్రపంచం మొత్తం అతనికి ధన్యవాదాలు తెలిపింది. కానీ ఈ నివాళులన్నింటిలో ప్రత్యేకంగా నిలిచినది భారత స్పీడ్‌స్టర్ మహమ్మద్ సిరాజ్ పోస్ట్. "నా సూపర్ హీరోకి" అంటూ మొదలైన అతని మాటలు అభిమానులను కన్నీటి పర్యంతం చేశాయి. ఇది కేవలం సామాజిక మాధ్యమాలలో పోస్టు కాదు, అది ఒక జీవితాన్ని మార్చిన వ్యక్తికి తమ్ముడు ఇచ్చిన హృదయపూర్వక సెల్యూట్. సిరాజ్ కోహ్లీని గురువు అనే పదంతో కాకుండా, "సూపర్ హీరో" అనే సూటి పదంతో గుర్తించడం, ఆ ఇద్దరి మధ్య ఉన్న అనుబంధాన్ని చెబుతుంది. కోహ్లీ సిరాజ్‌కి కేవలం సీనియర్ ఆటగాడు కాదు, అతని ప్రేరణ, ఆదరణ ఇచ్చే అన్నయ్య. విరాట్ కోహ్లీ టెస్ట్ కెరీర్‌ను సిరాజ్ "అద్భుతమైన కెరీర్"గా అభివర్ణించాడు. 123 టెస్టుల్లో 9230 పరుగులు, 30 సెంచరీలు, కెప్టెన్‌గా 40 విజయాలు సాధించడమే కాకుండా, కోహ్లీ తనకంటే తక్కువ అనుభవం ఉన్న ఆటగాళ్లకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచాడు. అయితే సిరాజ్ తన నివాళిలో గణాంకాల కంటే ఎక్కువగా 'వారసత్వాన్ని' ప్రస్తావించాడు. కోహ్లీ తన మానసిక బలంతో, ఫిట్‌నెస్‌తో, అంకితభావంతో భారత క్రికెట్‌ను ఒక కొత్త దిశగా నడిపించాడని ఆయన అన్నారు. కోహ్లీ డ్రెస్సింగ్‌రూమ్‌లో లేకపోవడం ఒక శూన్యాన్ని సృష్టిస్తుందని, అది ఎప్పటికీ భర్తీ అయ్యే పరిస్థితి కాదని చెప్పడం సిరాజ్‌కు అతనంటే ఎంతగా ఇష్టమో సూచిస్తుంది. "ఎల్లప్పుడూ నాతో ఉన్నందుకు ధన్యవాదాలు, భయ్యా" అంటూ తన భావోద్వేగాన్ని పంచుకున్నాడు.విరాట్ టెస్ట్ వారసత్వం కేవలం పరుగులు లేదా సెంచరీల విషయంలో కాకుండా, అతను ఆటపై చూపిన ప్యాషన్, నైతికత, భారత జట్టులోని స్థాయిని ఎత్తిపోతల చేసిన మార్గదర్శకతలో ఉంది. అతను టెస్ట్ ఫార్మాట్‌ను ప్రేమించాడు, గౌరవించాడు, శాసించాడు. అతను ఆసీస్‌లో భారత్‌కు తొలి టెస్ట్ సిరీస్ గెలిపించిన నాయకుడు. అతని ఫిట్‌నెస్ సంస్కృతిని టీమ్‌లో నాటిన నాయకుడు. ఆటను ఒక అత్యున్నత స్థాయిలో తీసుకెళ్లిన ప్రయాణికుడు. ఈ క్రమంలో, మహమ్మద్ సిరాజ్ తరఫున వచ్చిన ఈ "సూపర్ హీరో"కు నివాళి ఒక తమ్ముడు తన అన్నకి చెప్పిన ఎమోషనల్ వ్యాఖ్య. కోహ్లీ టెస్ట్ నుంచి తప్పుకున్నా, అతని ప్రభావం ఆటలో నిరంతరం ఉండబోతుంది. మరెన్నో తరం క్రికెటర్లకు, అభిమానులకు, అతను 'సూపర్ హీరో'గానే నిలిచిపోతాడు.

## డబ్ల్యూటీసీ ఫైనల్‌కు తుది టీమ్‌ను ప్రకటించిన కంగారులు!

ఆస్ట్రేలియా డబ్ల్యూటీసీ ఫైనల్, వెస్టిండీస్ టూర్‌ల కోసం అనుభవజ్ఞులూ, యువతతో కూడిన తుది జట్టును ప్రకటించింది. కామెరాన్ గ్రీన్ తిరిగి రావడం, సామ్ కాన్స్టాస్ ఓపెనర్‌గా ఎంపిక కావడం విశేషం. బౌలింగ్ విభాగంలో స్కాట్ బోలాండ్‌తో పాటు స్టార్క్, కమ్మిన్స్, హేజిల్‌వుడ్ లు ఉన్నారు. జట్టు బలమైనదిగా ఉండటంతో అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌తో పాటూ, వెస్టిండీస్ పర్యటన కోసం 16 మంది సభ్యులతో కూడిన బలమైన, అనుభవం కలిగిన జట్టును ప్రకటించింది. పాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని ఈ జట్టులో అనేక ప్రధాన ఆటగాళ్లతో పాటు కొత్త అవకాశాలు అందుకున్న ఆటగాళ్లకు కూడా చోటు కల్పించారు. ముఖ్యంగా, వెన్ను శస్త్రచికిత్స అనంతరం తిరిగి వచ్చిన ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ పునరాగమనం ఆస్ట్రేలియా జట్టుకు బలాన్ని చేకూర్చింది. అతని తిరిగివచ్చే అంశం టెస్ట్ క్రికెట్లో ఆస్ట్రేలియా ఆల్‌రౌండ్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. అలాగే, దేశీయ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శనలతో ఆకట్టుకున్న బ్యూ వెబ్‌స్టర్‌కు ఎంపిక జరగడం గమనార్హం.బ్యాటింగ్ విభాగంలో, టాప్ ఫామ్‌లో ఉన్న ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్, మార్నస్ లాబుస్చాగ్నే, ఉస్మాన్ ఖవాజా లాంటి అనుభవజ్ఞులు ఉన్నారు. వికెట్ కీపర్లుగా అలెక్స్ కారీ, జోష్ ఇంగ్లిస్ లు ఎంపికయ్యారు. స్పిన్ విభాగంలో నాథన్ లియాన్, మాథ్యూ కుహ్నెమాన్ కీలక పాత్ర పోషించనున్నారు. ఇక ఫాస్ట్ బౌలింగ్ విభాగాన్ని పాట్ కమ్మిన్స్, మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్, స్కాట్ బోలాండ్‌ల బృందం నాయకత్వం వహించనుంది. ఇది ప్రత్యర్థి జట్లకు గట్టి పోటీని అందించే బౌలింగ్ దళంగా మారుతుంది. ఒక ఆశ్చర్యకరమైన ఎంపికగా సామ్ కాన్స్టాస్‌ను ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా జట్టులో చేర్చారు. భారత్‌తో జరిగిన బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో అతను చూపించిన ప్రతిభ జట్టు సెలెక్షన్‌లో కీలకంగా మారింది. మరోవైపు, ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 48 మ్యాచ్‌ల్లో 177 వికెట్లు తీసిన బ్రెండన్ డాగెట్ ట్రావెలింగ్ రిజర్వ్‌గా ఎంపికయ్యాడు. అతనికి ఇది అంతర్జాతీయ స్థాయిలో మరో అవకాశంగా మారవచ్చు. ఈ జట్టు లార్డ్స్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరుగనున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ తుదికి, ఆ తర్వాతి వెస్టిండీస్ టెస్ట్ సిరీస్‌కు మార్పులు లేకుండానే ఎంపిక చేయబడింది. ఈ నిర్ణయం జట్టులో స్థిరత్వాన్ని కల్పించే ప్రయత్నంగా భావించవచ్చు. ఆసక్తికరంగా, జట్టులో అనుభవం, యువ శక్తికి సమతుల్యత ఉండేలా సెలెక్షన్ జరగడం, ఆస్ట్రేలియా క్రికెట్ దృష్టిని భవిష్యత్తుపై సారించడం స్పష్టమవుతోంది.




# 17నుంచి ఐపిఎల్ తిరిగి ప్రారంభం

ఈనెల 17నుంచి ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) తిరిగి ప్రారంభం కానున్నట్లు ఐపిఎల్ గవర్నింగ్ బాడీ సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ)– కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్ల మధ్య ఎం. చిదంబరం స్టేడింయలో జరిగే మ్యాచ్‌తో పునఃప్రారంభం కానున్నట్లు ఆ ప్రకటనలో ప్రకటించింది. గత శుక్రవారం భారత్–పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఐపిఎల్ అర్ధాంతరంగా ఆగిపోయిన సంగతి తెలిసిందే. ఈ సీజన్ ఐపిఎల్‌లో మరో 16మ్యాచ్‌లు మాత్రమే జరగాల్సి ఉంది. ఇందులో ప్లే-ఆఫ్స్‌తోపాటు ఫైనల్ మ్యాచ్ కూడా ఉంది. సీజన్–18 ఐపిఎల్‌లో ఇప్పటివరకు మ్యాచ్‌లు ముగిసేసరికి గుజరాత్ టైటాన్స్ 16పాయింట్లతో అగ్రస్థానంలో ఉండి ప్లే–ఆఫ్స్‌కు చేరువైంది. ఐపిఎల్‌ను తిరిగి ప్రారంభించడానికి ప్రభుత్వ అనుమతి తప్పనిసరి అని బిసిసిఐ కార్యదర్శి దేవజిత్ సైకియా అన్నాడు. ”వచ్చే కొన్ని రోజుల్లో ఫ్రాంఛైజీలు, ప్రసారదారు, స్పాన్సర్లు, మిగతా మ్యాచ్‌లకు ఆతిథ్యమివ్వాల్సిన రాష్ట్ర సంఘాలతో సంప్రదింపులు మొదలుపెడతాం. ఆ తర్వాత ఐపిఎల్ పునరుద్ధరణపై నిర్ణయం తీసుకుంటాం. అయితే లీగ్ తిరిగి ప్రారంభించడానికి ప్రభుత్వ అనుమతి తప్పనిసరి” అని చెప్పాడు. ఆ జట్లకు చెరో పాయింట్: భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్తతల కారణంగా ధర్మశాలలో పంజాబ్ కింగ్స్, దిల్లీ క్యాపిటల్స్ మధ్య మ్యాచ్ రద్దయిన సంగతి తెలిసిందే. మ్యాచ్ ఆగిపోయే సమయానికి పంజాబ్ 10.1 ఓవర్లలో వికెట్ నష్టానికి 122 పరుగులు చేసింది. ఆ మ్యాచ్‌ను కొనసాగించడం, లేదా మొదటి నుంచి నిర్వహించడం ఉండకపోవచ్చు. రెండు జట్లకు చెరో పాయింట్ ఇచ్చే అవకాశం ఉంది.



జై భీమ్ POWER OF PEOPLE



# ఇంకెలాంటి డౌట్లు అక్కర్లేదు

హరిహర వీరమల్లు పూర్తయిన ఆనందాన్ని అభిమానులు ఆస్వాదిస్తుండగానే నిన్న ఓజి షూటింగ్ పునఃప్రారంభం కావడం వాళ్లలో కొత్త జోష్ తీసుకొస్తోంది. తాజా షెడ్యూల్ లో కొందరు ఫారిన్ ఆర్టిస్టులు కూడా ఉన్నారని సమాచారం. ఈ వారంలోనే పవన్ కళ్యాణ్ సెట్స్ లోకి అడుగు పెట్టబోతున్నారు. తొలుత మంగళగిరిలో – తాడేపల్లి సమీపంలో సెట్స్ వేసి ఫినిష్ చేస్తారనే టాక్ ఉన్నప్పటికీ కీలకమైన ఎపిసోడ్స్ కోసం ముంబై వెళ్లేందుకు పవన్ అంగీకారం తెలుపడంతో దర్శకుడు సుజిత్ ఆ మేరకు ఏర్పాట్లలో ఉన్నాడట. మెయిన్ విలన్ గా నటిస్తున్న బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ఇదే షెడ్యూల్ లో పవన్ తో కలిసి స్క్రీన్ పంచుకోబోతున్నాడు. ప్రస్తుతానికి ఓజి పెట్టుకున్న రిలీజ్ టార్గెట్ సెప్టెంబర్ మొదటి వారం. ఇది అంత సులభం కాదు కానీ అలాని అసాధ్యమూ కాదు. పక్కా ప్రణాళికతో చేసుకుంటే రీచ్ అవ్వొచ్చు. పవన్ తాలూకు బ్యాలన్స్ జూన్ లోనే అయిపోతుందట. ఒకవేళ నిజమైతే పోస్ట్ ప్రొడక్షన్, డబ్బింగ్ తదితర కార్యక్రమాలకు తగినంత సమయం దొరుకుతుంది. సుజిత్ కష్టపడుతోంది దాని కోసమే. వీరమల్లు, ఓజిల మధ్య కేవలం మూడు నెలల గ్యాపే రాబోతున్న నేపథ్యంలో ఫ్యాన్స్ ఆసక్తి రెట్టింపవుతోంది. ఆగస్ట్ లో మిరాయ్, వార్ 2, కూలి లాంటి సినిమాలుండటంతో సెప్టెంబర్ మంచి ఆప్షన్ అవుతుంది. దసరా డేట్ పరిశీలనలో ఉంది. ప్రస్తుతానికి నిర్మాణ సంస్థ షూటింగ్ అప్డేట్ తప్ప ఇంకే వివరాలు ప్రకటించలేదు. ఇప్పటిదాకా కెమెరామెన్ గా వ్యవహరించిన రవి కె చంద్రన్ స్థానంలో మనోజ్ పరమహంస వచ్చారని లేటెస్ట్ న్యూస్. తమిళంలో రవి కె చంద్రన్ పని చేస్తున్న శివ కార్తికేయన్ పరాశక్తి డేట్లతో క్లాష్ రావడం వల్లే ఈ మార్పు అనివార్యమయ్యిందని అంటున్నారు.



# పూరి సినిమాలో పెరుసు హీరోయిన్

ఈ మధ్య కాలంలో ఓటీటీల్లో బాగా ట్రెండ్ అయిన సినిమా.. పెరుసు. లెజెండరీ తెలుగు డైరెక్టర్ కోదండరామిరెడ్డి తనయులు వైభవ్ రెడ్డి, సునీల్ రెడ్డి ఇందులో ముఖ్య పాత్రలు పోషించారు. ప్లాట్ పాయింట్ అడల్ట్ టచ్ ఉన్నదే అయినా.. హద్దులు దాటని కామెడీతో ఈ సినిమాను భలేగా నడిపించి మెప్పించింది చిత్ర బృందం. తమిళంతో పాటు వేరే భాషల వాళ్లూ ఈ సినిమాను బాగా చూశారు. ఈ చిత్రంలో వైభవ్‌కు జోడీగా నటించి మెప్పించిన అమ్మాయి నిహారిక ఎన్ఎం. సోషల్ మీడియాను ఫాలో అయ్యేవారికి ఈ అమ్మాయి గురించి పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఇన్‌స్టాలో ఏకంగా 35 మిలియన్ల ఫాలోవర్లున్నారు ఆ అమ్మాయికి. గతంలో మహేష్ బాబు సైతం ఈ అమ్మాయితో కలిసి తన ప్రొడక్షన్లో వచ్చిన 'మేజర్' మూవీని ప్రమోట్ చేయడం విశేషం. ఇప్పుడు నిహారిక ఒక పాన్ ఇండియా మూవీలో అవకాశం దక్కించుకుంది. ఆ సినిమాను డైరెక్ట్ చేయబోయేది పూరి జగన్నాథ్ కావడం విశేషం. విజయ్ సేతుపతి హీరోగా పూరి ఇటీవలే ఓ సినిమాను అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. ఇందులో టబు, దునియా విజయ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రంలో సేతుపతికి జోడీగా అనేక పేర్లను పరిశీలించిన చిత్ర బృందం.. చివరికి నిహారికను ఎంపిక చేసినట్లు సమాచారం. 'పెరుసు' సినిమాలో నిహారిక పెర్ఫామెన్స్ నచ్చి ఆమెను పిలిచి ఆడిషన్ చేసింది చిత్ర బృందం. అందులో ఇంప్రెస్ చేయడంతో ఆమెనే ఫైనలైజ్ చేశారట. ఇందులో అన్నీ పెర్ఫామెన్స్ ఓరియెంటెడ్ రోల్సే ఉంటాయని.. నిహారికది కూడా అలాంటి పాత్రే అని సమాచారం. తన కెరీర్‌ను మలుపు తిప్పే సినిమాగా ఇది నిలవడం ఖాయం అంటున్నారు. ఇక ఈ చిత్రంలో రాధికా ఆప్టే నటిస్తోందనే వార్తలు నిజం కాదని తెలిసింది. వచ్చే నెలలో ఈ చిత్రం సెట్స్ మీదికి వెళ్లనుంది.

# కమలేష్ జగన్ పాత్రకు ఫిదా



కోలీవుడ్‌లో ప్రస్తుతం బాగా ట్రెండింగ్‌లో ఉన్న సినిమా 'టూరిస్ట్ ఫ్యామిలీ'. ఈనెల ఒకటోతేదీన విడుదలైన ఈ సినిమా బాక్సాఫీసు వద్ద వసూళ్ల వర్షాన్ని కురిపిస్తోంది. కొత్త దర్శకుడు అభిషాన్ జీవింత్ దర్శకత్వంలో శశికుమార్, సిమ్రాన్ జంటగా నటించారు. బాలనటుడు కమలేష్ జగన్ నటన బాగుందని తమిళ ప్రేక్షకులు అభినందించారు. కథానాయకుడు శివకార్తికేయన్ ఈచిత్ర బృందాన్ని పిలిపించి అభినందించారు. ప్రత్యేకంగా కమలేష్‌ను మెచ్చుకున్నారు. తాజాగా రజనీకాంత్ కూడా ఈ చిత్రం సూపర్ అంటూ కితాబిచ్చారు. టూరిస్ట్ ఫ్యామిలీలో శశికుమార్, సిమ్రాన్‌ల కుమారుడిగా దళపతి విజరు అభిమానిగా నటించి మెప్పించారు. 'సరే గమప లిల్ చాంప్స్ సీజన్ 2'లో కమలేష్ మొదటిసారి తెరపై మెరిశాడు. ఆ రియాల్టీ షోకు అతిథులుగా త్రిష కృష్ణన్, నయనతార, అమలాపాల్ హాజరై ప్రశంసలు కురిపించారు. నటి జ్యోతిక తమిళ చిత్రం 'రాచ్చసి'లో కమలేష్‌కు అవకాశం ఇప్పించారు. ఆ తర్వాత 'కణ్మనీ రాంబో ఖతీజా' చిత్రంలో ఛాన్స్ లభించింది. విజరు దళపతి కుమారుడు జాసన్ సంజరు దర్శకత్వం వహించిన తొలి సినిమాలో కూడా కమలేష్ నటిస్తున్నాడు. ఆపై కాంచన 4లో కూడా ఛాన్స్ కొట్టేశాడు.





